**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:111 | ఆదివారం నవంబర్ 16 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# 27..30.. 95..
# విజయాన్ని మార్చేశాయ్:

- బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని చోట్ల ప్రత్యర్థుల మధ్య విజయం చివరి వరకూ దోబూచులాడింది.
- చాలా తక్కువ మెజార్టీతో కొంతమంది అభ్యర్థులు విజయం సాధించారు.
- మూడు స్థానాల్లో అయితే, మెజార్టీ కేవలం 100లోపే ఉండటం గమనార్హం. అవేంటో చూద్దాం..



2లో

# నీతీశ్‌ను కలిసిన చిరాగ్ పాసవాన్..

## డిప్యూటీ సీఎం పోస్టు కోసమేనా?



2లో

## కృత్రిమ మేధ మానవాళికి ముప్పు కాదు: నారా లోకేశ్



- ఇందులో భాగంగా 'ఏఐ-భవిష్యత్తులో ఉద్యోగాల' అంశంపై నిర్వహించిన చర్చలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తుందని తాను నమ్ముతున్నట్లు లోకేశ్ తెలిపారు.

2లో

## తయారీ రంగంలో పెట్టుబడులకు ముందుకురావాలి: రామ్మోహన్ నాయుడు



2లో

## ఉత్తరాంధ్రకు మరో ఎయిర్‌పోర్టు..
## సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ



మిగతాది 2లో

# సీఐఐ సదస్సులో

## రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి: చంద్రబాబు

- శ్రీసిటీలో మరికొన్ని యూనిట్లను చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు.
- ఇక్కడ 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు వివిధ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు.
- ఈ పెట్టుబడుల ద్వారా 12,365 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని చంద్రబాబు తెలిపారు.
- "ఒక ప్రణాళికతో శ్రీసిటీని ఏర్పాటు చేశాం. అభివృద్ధికి ఇది చక్కటి ఉదాహరణగా నిలిచింది.

2లో



## హరీశ్‌రావు BRSలో ఉంటూ పార్టీని మోసం చేశారు: కవిత



2లో

## ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం:



2లో

# ప్రపంచం మొత్తం భారత్‌వైపే చూస్తోంది: చంద్రబాబు

విశాఖ: విశాఖ అందమైన నగరమని.. దీనితో ఏ నగరాన్ని పోల్చలేమని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో రెండో రోజు జరుగుతున్న సీఐఐ సదస్సులో ఆయన మాట్లాడారు.
"రెండు రోజుల సదస్సులో అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకువచ్చాయి. 3 వేల మంది ప్రతినిధులు ఈ సదస్సుకు రావడం హర్షణీయం. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి ఏపీలో విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వినియోగాన్ని పెంచగలిగాం. ఏఐ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలి. సాంకేతికతలో కొత్త ఆవిష్కరణలకు కొదవలేదు. నైపుణ్యం ఉన్న యువతకు ఎలాంటి కొరత లేదు. ఒక విజన్‌తో ముందుకెళ్లడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయి. ప్రపంచం మొత్తం భారత్ వైపే చూస్తోంది. భారత్‌లో సమర్థ నాయకత్వం ఉంది" అని చంద్రబాబు అన్నారు.



# ఏపీ మద్యం కేసు..

## అనిల్‌చోక్రా రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు



- ఈ కేసులో కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, ముప్పిడి అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అనిల్ చోక్రా వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం.

2లో

## బిర్సా ముండా కు ఘనంగా నివాళులర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 15**
ఉట్నూర్ : ఆదివాసీ పోరాటయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా శనివారం ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..బిర్సా ముండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు అన్నారు. ఆయన స్ఫూర్తితో దేశవ్యాప్తంగా గిరిజనులు నేటికీ సమాన హక్కుల కోసం ముందుకు సాగుతున్నారని తెలిపారు. సమాజం కోసం జీవితం అర్పించిన బిర్సా ముండా త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగాపూర్ మాజీ సర్పంచ్ సునిల్ జాదవ్,నార్నూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్, జబ్బార్,హైమద్, సంతోష్ జాదవ్, రాజక్క తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీ పట్టివేత



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.15)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీని ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్ టోల్గేట్ వద్ద పట్టుకున్నారు.పోలీసులు కథనం ప్రకారం గోవులను లారీలో తీసుకొని శనివారం ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా తరలిస్తుండగా స్థానిక గో సంరక్షక్ సభ్యులు వెంబడించి,ఘట్కేసర్ టోల్గేట్ మీదుగా అడ్డగించి ఘట్కేసర్ పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే పోలీసులు ఔటర్ రింగ్ రోడ్డు వద్దకు చేరుకొని లారీ డ్రైవర్ శివ ను విచారించగా ఆంధ్రప్రదేశ్ తుని ప్రాంతం నుండి గోవులను తరలిస్తున్నట్లు అంగీకరించారు.పోలీసులు వెంటనే లారీ డ్రైవర్ శివ తో పాటు మరో ముగ్గురు యువకులు బన్నీ,గోవిద్,రాజు లను అదుపులోకి తీసుకొని లారీని స్వాధీనం చేసుకున్నారు.గోవులను జియాగూడ లోని గోశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.15)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:**
అవుషాపూర్ పిపిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన దుంప రమాదేవి నర్సింగ్ రావు నందిని రాకేష్ చంద్ర వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు,బీబీనగర్ మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో రోడ్డ శ్రీనివాస్,రామసాని నివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 27..30.. 95..

# విజయాన్ని మార్చేశాయ్:

మొదటి పేజీ తరువాయి

**ఒకే ఒక్క సీటు.. అదీనూ 30 ఓట్ల తేడాతో..**
బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక్క సీటు సాధించి.. బహుజన్ సమాజ్ పార్టీ ఖాతా తెరిచింది. ఆ గెలుపు కూడా కేవలం 30 ఓట్ల తేడాతో దక్కడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఎన్నికల్లో 243 సీట్లకు గాను 192 స్థానాల్లో మాయావతి పార్టీ బరిలోకి దిగింది. ఒకేఒక్క సీటు మాత్రమే ఈ పార్టీ దక్కించుకోగలిగింది. ఆ పార్టీకి చెందిన సతీశ్ కుమార్ యాదవ్ రామ్‌గఢ్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. కౌంటింగ్‌లో ఆద్యంతం ఉత్కంఠ నెలకింది. అర్ధరాత్రి తర్వాత వెలువడిన ఫలితాల్లో సతీశ్ అతి తక్కువ మెజార్టీతో విజేతగా నిలిచారు. ఈ ఎన్నికల్లో ఆయనకు 72,689 ఓట్లు రాగా.. సమీప భాజపా అభ్యర్థి అశోక్‌కుమార్ సింగ్‌కు 72,659 ఓట్లు దక్కాయి.

**27 ఓట్ల తేడాతో..**
భోజ్‌పూర్ జిల్లాలోని సందేశ్ అసెంబ్లీ నియోజకవర్గంలో జేడీయూ, ఆర్జేడీ అభ్యర్థుల మధ్య విజయం చాలాసేపటివరకు ఊగిసలాడింది. చివరకు జేడీయూ అభ్యర్థి రాధాచరణ్ షా తన సమీప ఆర్జేడీ ప్రత్యర్థి దీపుసింగ్‌పై 27 ఓట్ల తేడాతో గెలుపొందారు.

**తక్కువ ఓట్ల తేడాతో మరిన్ని విజయాలు**
అర్రాలోని అగియాన్ ప్రాంతంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్‌కు చెందిన శివప్రకాష్ రంజన్, భాజపా అభ్యర్థి మహేష్ పాస్వాన్ చేతిలో 95 ఓట్ల తేడాతో ఓడిపోయారు. నబీనగర్ అసెంబ్లీ స్థానంలో జేడీయూ పార్టీకి చెందిన చేతన్ ఆనంద్, ఆర్జేడీ అభ్యర్థి

## గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు కేంద్ర బిందువుగా ఏపీ: మంత్రి గొట్టిపాటి



విశాఖ: గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 గేమ్ ఛేంజర్‌గా నిలవనుందని పేర్కొన్నారు. దీని ద్వారా రికార్డుస్థాయిలో పెట్టుబడులు వస్తాయన్నారు. రూ.5,22,471 కోట్ల పెట్టుబడుల వల్ల 2,67,239 ఉద్యోగాల కల్పన జరగనుందని చెప్పారు. దిగ్గజ సంస్థల చూపు రాష్ట్రం వైపు ఉందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు ఏపీ కేంద్ర బిందువుగా మారుతుందని పేర్కొన్నారు. చంద్రబాబుపై నమ్మకంతో పెట్టుబడులు పెడుతున్నారని అన్నారు. విశాఖ సీఐఐ సదస్సు వేదికగా పునరుత్పాదక విద్యుత్ రంగలో 48 ఎంవోయూలు చేసుకుంటున్నట్లు తెలిపారు.

## ఉత్తరాంధ్రకు మరో ఎయిర్‌పోర్టు.. సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: ఉత్తరాంధ్రకు మరో ఎయిర్ పోర్టు రానుంది. శ్రీకాకుళంలో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు సంబంధించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మధ్య ఈమేరకు అవగాహన ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో అధికారులు ఎంఓయూ పత్రాలు మార్చుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు ఎయిర్ పోర్టు రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతానికి కనెక్టివిటీ పెరుగుతుందని, పర్యాటక రంగానికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతోందని మౌలిక వసతులు, రెగ్యులేటరీ అనుమతులపై ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఏపీ ఎయిర్ పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కలిసి పనిచేయనున్నాయని వెల్లడించారు.

## ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో తమ కార్యకర్తపై జరిగిన దాడిని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఖండించారు. రహమత్‌నగర్‌లో తమ పార్టీ కార్యకర్త రాకేశ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోందని విమర్శించారు. తాము కూడా అనేక ఎన్నికల్లో గెలిచామని.. కానీ ఇలా దాడులు చేయలేదన్నారు.
"విజయ గర్వంతోనే కాంగ్రెస్ వాళ్లు శుక్రవారం ఊరేగింపు నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. దాడికి హస్తం పార్టీ పూర్తిగా బాధ్యత వహించాలి. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్‌లో గెలిచారు. కాంగ్రెస్ గూండాయిజం కొనసాగితే ప్రజలే బుద్ధి చెబుతారు" అని కేటీఆర్ హెచ్చరించారు.
రహమత్ నగర్‌లో భారత రాష్ట్ర సమితి కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలపాలైన ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోంది. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## హరీశ్‌రావు BRSలో ఉంటూ పార్టీని మోసం చేశారు: కవిత

మొదటి పేజీ తరువాయి

మెదక్: మోసం చేయడం హరీశ్‌రావు నైజమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. మెదక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. భారత రాష్ట్ర సమితిలో ఒకరిపై ఒకరు బాణాలు వేసుకోవడంతోనే సరిపోతోందన్నారు. కేటీఆర్ ఇప్పటికైనా సామాజిక మాధ్యమాలు బంద్ చేసి బయటకు రావాలని హితవు పలికారు. "భారత రాష్ట్ర సమితి ఓడిపోగానే ఓటమికి కారణం తాను కాదని తప్పించుకోవడం హరీశ్‌రావు నైజం. ఆయన గురించి గట్టిగా మాట్లాడితే నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకు కృష్ణార్జునులని ట్వీట్ చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడంలేదు. 15 మంది ఇండిపెండెట్లు నా దగ్గరికి వచ్చి మేము ఉపసంహరించుకుంటున్నాం.. ఎవరికి మద్దతు ఇవ్వాలని అడిగారు. నాకు జూబ్లీహిల్స్ ఎన్నిక సంబంధం లేదు అని చెప్పా. తర్వాత వాళ్లు హరీశ్‌రావు దగ్గరికి వెళ్లారు. ఆయన కూడా ఇదే సమాధానం చెప్పారట. మీ ఇష్టం.. ఎవరికైనా మద్దతు ఇచ్చుకోండి అన్నారట. నేను భారత రాష్ట్ర సమితిలో లేను కాబట్టి ఉపఎన్నికకు దూరంగా ఉన్నాను. కానీ హరీశ్‌రావు ఆ పార్టీలో ఉంటూ మోసం చేశారు. గ్రూప్-1 ఉద్యోగాల్లో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోంది. ఉద్యోగాల కల్పనలో విఫలమైంది. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎంకు సంబంధాలు ఉన్నాయి. సోషల్ మీడియాలో మాత్రమే భారత రాష్ట్ర సమితి ఉంది.. అందుకే జూబ్లీహిల్స్‌లో ఓడిపోయింది. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డికి.. ఇప్పుడు రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి. ఆ పార్టీ నేతలు ఆస్తులు పెంచుకున్నారు... కేడర్‌ను పెంచుకోలేదు. పద్మా దేవేందర్ రెడ్డి 2009లో ఎక్కడున్నారు. రెండు చేతులతో కేసీఆర్ మీద దుమ్మెత్తి పోసి పార్టీ వదిలిపెట్టి వెళ్లారు. ఉద్యమం రాగానే మళ్లీ తిరిగి వచ్చారు. కేసిఆర్ మీద దుమ్మెత్తి పోసిన పద్మా దేవేందర్‌రెడ్డికి హరీశ్ రావు ఎలా సపోర్ట్ చేస్తారు?" అని కవిత ప్రశ్నించారు.

# నీతీశ్‌ను కలిసిన చిరాగ్ పాసవాన్..

మొదటి పేజీ తరువాయి

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. బిహార్‌లో వరుసగా ఐదోసారి నీతీశ్‌కుమార్ నేతృత్వంలోని కూటమి విజయం సాధించడంతో కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ సీఎం నీతీశ్ కుమార్ నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన ఫొటోలను పాసవాన్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి. సీఎం కుర్చీపై ఊహాగానాలు కొనసాగుతున్న వేళ ఆయన నీతీశ్‌ను కలవడం బిహార్ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.
బిహార్ ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు నీతీశ్ కుమార్ నివాసానికి వెళ్లి అభినందనలు తెలియజేసినట్లు చిరాగ్ పాసవాన్ పేర్కొన్నప్పటికీ.. ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి పక్షమైన ఎల్‌జేపీ (రాం విలాస్) బలమైన ప్రదర్శన చేయడంతో పాసవాన్ ఉప ముఖ్యమంత్రి పదవిపై దృష్టి సారిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ విషయం గురించి చర్చించడానికే ఆయన నీతీశ్‌ను కలిసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.
ఒకటి నుంచి.. 19 స్థానాలకు చిరాగ్
బిహార్‌లో రెండు దశల్లో జరిగిన ఎన్నికలకు శుక్రవారం ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. 245 సీట్లకు గాను 202 సీట్లను సొంతం చేసుకుంది. బిహార్ శాసనసభ ఎన్నికల్లో అయిదేళ్ల కిందట ఒకేఒక్క స్థానానికే పరిమితమైన లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జేపీ - రామ్ విలాస్) తాజా ఫలితాల్లో 19 స్థానాల్లో విజయంతో సత్తా చాటింది. ఈ విజయంలో పార్టీ అధినేత చిరాగ్ పాస్వాన్ కీలకపాత్ర పోషించారు.

# సీఐఐ సదస్సులో

## రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

విశాఖ: విశాఖలో జరుగుతున్న సీఐఐ సదస్సులో ఇప్పటి వరకూ రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు. మొత్తంగా గడిచిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చినట్లు చెప్పారు. శ్రీసిటీలో మరికొన్ని యూనిట్లను చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. ఇక్కడ 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు వివిధ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ పెట్టుబడుల ద్వారా 12,365 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని చంద్రబాబు తెలిపారు."ఒక ప్రణాళికతో శ్రీసిటీని ఏర్పాటు చేశాం. అభివృద్ధికి ఇది చక్కటి ఉదాహరణగా నిలిచింది. శ్రీసిటీ నుంచే డైకిన్, ఇసుజూ, క్యాడ్బరీ.. ప్రపంచానికి ఉత్పత్తులు అందిస్తున్నాయి. వివిధ దేశాల పరిశ్రమలు శ్రీసిటీ పారిశ్రామిక టౌన్‌షిప్‌నకు రావాలి. త్వరలోనే శ్రీసిటీకి 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. 50 దేశాలకు చెందిన కంపెనీలు ఇక్కడి నుంచే పనిచేస్తాయి. త్వరలోనే 1.5 లక్షల ఉద్యోగాలతో శ్రీసిటి అభివృద్ధి మోడల్‌గా మారుతుంది. 2028 నాటికి దీనిని ఉత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు భారీ ప్రణాళికలు వేస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

## తయారీ రంగంలో పెట్టుబడులకు ముందుకురావాలి:

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: ప్రయాణికులకు విమానాల్లో అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఫ్లైబ్రరీ పేరిట పుస్తకాలు అందిస్తున్నామని, ఉడాన్ కేఫ్‌ల ద్వారా తక్కువ ధరకే ఆహారం అందిస్తున్నామని చెప్పారు. విశాఖలో నిర్వహించిన సీఐఐ ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తయారీరంగంలో అనేక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా తయారీరంగానికి ఎకో సిస్టమ్ అభివృద్ధి చేశామన్నారు. భవిష్యత్‌లో డ్రోన్‌ల వినియోగం భారీగా పెరగబోతోందని చెప్పారు. తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు మరిన్ని సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## కృత్రిమ మేధ మానవాళికి ముప్పు కాదు: నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి

విశాఖ: విశాఖలో రెండో రోజు సీఐఐ సదస్సు జరుగుతోంది. ఇందులో భాగంగా 'ఏఐ-భవిష్యత్తులో ఉద్యోగాల' అంశంపై నిర్వహించిన చర్చలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తుందని తాను నమ్ముతున్నట్లు లోకేశ్ తెలిపారు.
"ఏఐని అందిపుచ్చుకోవడానికి ఏపీ మూడు విధాలుగా ముందుకెళ్తోంది. పునఃనైపుణ్యం, పునర్నిర్వచించడం, పునఃఊహించడం ద్వారా ముందుకెళ్తున్నాం. మేం నైపుణ్యం అనే ప్లాట్‌ఫామ్‌ని రూపొందించాం. కృత్రిమ మేధ మానవాళికి ముప్పు కాదు.. మానవత్వాన్ని తీర్చిదిద్దుతుంది" "ఐటీ రంగం వల్లే పారిశ్రామిక వేత్తలు అభివృద్ధి సాధిస్తారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లో వ్యాపారవేత్తలు పురోగతి సాధిస్తున్నారు. నెలకు రూ.50 వేలు సంపాదించే వ్యాపారవేత్త రూ.లక్ష సంపాదించేలా ప్రయత్నిస్తున్నాం. నెలకు రూ.5 లక్షలు సంపాదిస్తుంటే.. దాన్ని రూ.25 లక్షలకు అభివృద్ధి చేసేలా పనిచేస్తున్నాం. ఇలా చేసినప్పుడే 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీకి చేరుకుంటాం. ఇక్కడ ఉన్న వ్యాపారవేత్తలతో పనిచేసేందుకు ప్రభుత్వం ఉత్సాహంగా ఉంది. నిర్మాణాత్మక సంస్కరణలు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం" అని నారా లోకేశ్ అన్నారు.

# ఏపీ మద్యం కేసు..

## అనిల్‌చోక్రా రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు

మొదటి పేజీ తరువాయి

విజయవాడ: ఏపీ మద్యం కేసులో ఏ 49 అనిల్‌చోక్రా రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి మద్యం ముడుపులను సిండికేట్ సభ్యులకు బదిలీ చేయడంలో అనిల్‌చోక్రా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, ముప్పిడి అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అనిల్ చోక్రా వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. అదానీ డిస్టిలరీస్ నుంచి రూ.18 కోట్లు, లీలా డిస్టిలరీస్ నుంచి రూ.20 కోట్లు, స్పై ఆగ్రో నుంచి రూ.39 కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ మూడు సంస్థల నుంచి వసూలు చేసిన రూ.77 కోట్ల మొత్తాన్ని 4 షెల్ కంపెనీలకు బదిలీ చేసినట్లు అనిల్‌చోక్రా అంగీకరించినట్లు సమాచారం. అక్కడి నుంచి ఆ మొత్తాన్ని మరో 32 షెల్ కంపెనీలకు మళ్లించారు.
షెల్ కంపెనీల్లో అక్రమ లావాదేవీలను గుర్తించేందుకు సిట్ అధికారులు ముంబయిలో పలుమార్లు దర్యాప్తు చేపట్టారు. ఈ ఏడాది మార్చి 10 నుంచి నవంబర్ 10 వరకు దర్యాప్తు కొనసాగింది. దర్యాప్తులో 25 షెల్ కంపెనీలను చిరునామాలతో సహా గుర్తించారు. మద్యం కేసు నగదును అనిల్‌చోక్రా బులియన్ మార్కెట్‌లోకి చేర్చినట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. షెల్ కంపెనీలు, లీలా డిస్టిలరీస్‌కు జారీ చేసిన ఇన్వాయిస్‌లు, ఈ-వే బిల్లులను సీజ్ చేశారు. రూ.221 కోట్ల నకిలీ ఇన్వాయిస్‌లను జారీ చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. మొత్తం 36 షెల్ కంపెనీల్లో 20 ఇన్‌యాక్టివ్‌గా ఉండటంతో జీఎస్టీ అధికారులు వాటిని రద్దు చేశారు. ఆర్థిక అవసరాలు ఉన్నవారిని గుర్తించి, వారి పేరుమీద షెల్ కంపెనీలు తెరిచి అనిల్‌చోక్రా నిర్వహిస్తున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు.
ఈ నెల 21 వరకు రిమాండ్
వివిధ కోణాల్లో అనిల్ చోక్రాను ప్రశ్నించిన అనంతరం సిట్ అధికారులు అతడిని కోర్టు ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఈ నెల 21 వరకు రిమాండ్ విధించింది. అతడిని విజయవాడ జిల్లా జైలుకు తరలించాలని ఆదేశించింది.

## వైకాపాను శాశ్వతంగా తరిమేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి: ప్రత్తిపాటి పుల్లారావు



అమరావతి: తిరుమల పరకామణి కేసులో ఫిర్యాదుదారు సతీశ్‌కు కుమార్ హత్య, రాజకీయాల్లో ఆరితేరిన అవినీతిపరుల పనేనని తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. పరకామణి దొంగలే సతీశ్‌కు పొట్టనపెట్టుకున్నారని ప్రజలకు అర్థమైందన్నారు. రక్త సంబంధాల్నే బలిపెట్టిన వారికి సాధారణ పౌరుల్ని చంపడం ఓ లెక్కా? అని మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కల్తీ నెయ్యి అంశం సీఎం చంద్రబాబు సృష్టించిందేనని కొందరు రాజకీయ అజ్ఞానులు అన్నారని, సిట్ విచారణలో బయటపడుతున్న అంశాలపై వారు ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. వైకాపాను ఏపీ నుంచి శాశ్వతంగా తరిమే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

# "సత్వర న్యాయమే ధ్యేయంగా ప్రత్యేక లోక్ అదాలత్"

## జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 15**





మహబూబాబాద్ జిల్లా లో
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారమే ధ్యేయంగా ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ తెలిపారు. శనివారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ ను న్యాయమూర్తి ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక లోక్ అదాలత్ విశిష్టతలను వివరించారు. జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న కేసులతో పాటు ప్రీ లిటిగేషన్ విధానంలోని కేసులను కూడా పరిష్కరిస్తామని అయితే ప్రత్యేక లోక్ అదాలత్ లో మాత్రం కేవలం కోర్టులలో ఆపరిష్కృతంగా ఉన్న కేసుల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకున్నట్లయితే ఎటువంటి కోర్టు ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదని, పైగా ఆ కేసులలో ఇదివరకే చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి ఇస్తారని న్యాయమూర్తి తెలిపారు. కోర్టులలో పెండింగ్ లో ఉన్న సాధారణ కేసులను రాజీమార్గంలో పరిష్కరించటం ద్వారా మిగిలిన సమయాన్ని కోర్టులు క్లిష్టమైన వ్యాద్యాల పరిష్కారం పై కేంద్రీకృతం చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించటానికి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం కృషి చేసిందని అభినందించారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో భాగంగా ఇప్పటివరకు అధిక సంఖ్యలో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించిన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి ని న్యాయమూర్తి అభినందించి మొక్కను బహుకరించారు. సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి మాట్లాడుతూ లోక్ అదాలత్ ప్రయోజనాలను తెలుసుకొని వినియోగించ కొనడంలో మహబూబాబాద్ జిల్లా ప్రజలు సఫలీకృతమయ్యారని అన్నారు. ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతానికి కృషిచేసిన పోలీసు అధికారులను అభినందించిన న్యాయమూర్తి ఈ ఒరవడిని డిసెంబర్ నెలలో జరిగే జాతీయ లోక్ అదాలత్ వరకు కూడా కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెజిస్ట్రేట్లు స్వాతి మురారి, అర్వపల్లి కృష్ణ తేజ్, ప్రభుత్వ న్యాయవాది నగేష్ కుమార్, బార్ అసోసియేషన్ కార్యదర్శి సిద్ధార్థ, మహబూబాబాద్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతి, న్యాయవాదులు పోలీసు అధికారులు కక్షిదారులు పాల్గొన్నారు. అనంతరం భూమి వివాదంలో రాజీపడిన ఇరువర్గాలను జిల్లా న్యాయమూర్తి అభినందించి మొక్కను బహుకరించారు.

# రాజ్యాంగ హక్కుల రక్షణ సాధనకై ఛలో ఢిల్లీ

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 15)**





కరపత్ర ఆవిష్కరణ చేసిన రాజన్న సిరిసిల్లా జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడ బాబు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాల సంఘ భవనంలో మండల అధ్యక్షులు ఎడ్ల. సందీప్, రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రాంచంద్రం, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ బొల్లుమాళ్ళ సదానందం, రాష్ట్ర నాయకులు దామెర సత్యం, దామెర నర్సయ్య రాజన్న సిరిసిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడ్ల రాజ్ కుమార్, ఆధ్వర్యంలో ఇట్టి ఆవిష్కరణ చేపట్టడమైనది

జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం "ఛలో ఢిల్లీ" కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.

నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదంలోకి వచ్చిన దినం నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశంలోని పౌరులకు హక్కులు మరియు దేశ ప్రజలందరికీ, ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని కల్గించిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్, ప్రపంచ దేశాలలోనే ఎక్కడ లేని విధంగా, మహిళలకు, పురుషులతో సమాణమైన, హక్కులను, కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు, ఈ దేశానికి సుస్థిర మహోత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు వారి హక్కులకు భంగ%శీ% కల్పిస్తూ పాల్పడుతున్నారు, ఉదాహరణకి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయ్ గారిపై సుప్రీం కోర్ట్ లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితులకే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు, అదేవిధంగా మాల జాతికి ఏ సమస్య వచ్చినా వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు చారిత్రాత్మకంగా సుమారు 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసి ముగింపు రోజు 10 లక్షల మందితో మహాసభ జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవడం జరిగింది, అదేవిధంగా మొన్నటికి మొన్న మాలల, అనుబంధ కులాల విద్య ఉపాధి అవకాశాలను గో. 99 ద్వారా తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే జీవో నెంబర్ 99 ని సవరించి రోస్టర్ విధానా న్ని సవరించాలని రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది, పై విధంగా మాలలకు మరియు దళితులకు ఏ సమస్య వచ్చినా అంబేద్కర్ వారసులుగా ముందుంటూ జాతీయ మాలమహానాడు రాష్ట్రస్థాయిలోనే కాదు ఢిల్లీ వీధుల్లో సైతం నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకొని ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాజ్యాంగ హక్కుల సాధన సభ ద్వారా పలు డిమాండ్స్ తో నవంబర్ 26వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించుకోవడం జరుగుతుంది, కాబట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాలలు మాల అనుబంధ కులాల మరియు దళిత నాయకులు, కార్యకర్తలు , పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలాలని పిలుపునివ్వడం జరిగింది, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు మాల అనుబంధ కులాల ప్రతినిధులు మరియు దళిత నాయకులంతా నవంబర్ 25, 26 తేదీలలో జరిగే ఢిల్లీ నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

**డిమాండ్లు.**

పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి.

జాతీయస్థాయిలో మాల, మహార్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి.

శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెం. 99, జీవో నెం. 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పునః సమీక్షించాలి. (నవంబర్ 25న ఢిల్లీలో నిరసన)

ప్రైయివేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలి.

ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15% నుండి 20% శాతానికి పెంచాలి.

దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.

న్యాయస్థానాల్లో రాజ్య సభలో రిజర్వేషన్లు అమలు చేయాలి.

భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో నాన్. డీటైయిల్డ్ గా విద్యార్థులకు అందించాలి.

కరెన్సీ నోట్లపై భారతరత్న అంబేద్కర్ గారి ఫోటోను ముద్రించాలి.

బ్యాగరి కాటికాపరులకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలి.

ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలి.

రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేల చేయాలి. లాంటి డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందన్నారు. నవంబర్ 26న జరిగే ఛలో ఢిల్లీని విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలిని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో లింగాల దాసు, రేసు జగన్, పాటి దేవయ్య, నీరటి భాను, సత్యం, జితేందర్, సురేష్, నరసింహులు, సందీప్, అరుణ్, సాయి చందు, రాజు, సతీష్, రవి, ప్రశాంత్, రాకేష్, ప్రవీణ్, మల్లేశం, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# గీతాంజలి స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 15**





మహబూబాబాద్ పట్టణ పరిధిలో
గీతాంజలి హైస్కూల్ మరియు గీతాంజలి ప్రైమ్ స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, వైస్-ప్రిన్సిపల్ మరియు సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా ఈ రోజు పాత్రలను పోషించారు, ఈ స్థానాలకు అవసరమైన ప్రయత్నాలు మరియు అంకితభావంపై అంతర్దృష్టిని పొందారు.
కార్యక్రమంలో ఆటలు, నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథి, గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ
పిల్లలే దేశ భవిష్యత్తు. వారి ఆలోచనలు, సృజనాత్మకతే సమాజానికి మార్గదర్శకం. ఈరోజు పిల్లల్లో కనిపించే నాయకత్వ లక్షణాలు భవిష్యత్తు భారతానికి బలమైన పునాదులు అవుతాయి. గురువులే ఈ పునాదులు వేస్తారని ఎప్పుడూ నమ్ముతాను" అని తెలిపారు. తన పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, "నన్ను నమ్మి ప్రోత్సహించిన నా గురువులే నన్ను ఈ స్థానానికి తీసుకువచ్చారు" అని చెప్పారు.
పాఠశాల డైరెక్టర్ కోనకంచి రామకృష్ణ మాట్లాడుతూ
గురువుల పాత్ర అనేది పుస్తకాలు నేర్పడంలో మాత్రమే కాదు, జీవితం నేర్పడంలో ఉంది. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక బిడ్డ భవిష్యత్తును మార్చగలరు. పిల్లలు సద్వినియోగం చేసుకునే విధంగా అవకాశాలు ఇవ్వాలి" అని అన్నారు
కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ప్రియాంక సర్కార్ మరియు మాయ ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు

# వైభవంగా పాలెం లో కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

### 106 భక్తుల కుటుంబాలతో కార్తిక వ్రతాలు...



**జన సముద్రం న్యూస్ 15 నవంబర్ బిజినపల్లి మండలం**

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ లక్ష్మి అలెర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని కార్తిక చివరి శనివారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజ చార్యులు తెలిపారు.కార్తీక శనివారం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్వామి అమ్మ వార్లను దర్శించుకుని, శ్రీ వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు.శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న,పూజించిన, విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం శివాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. స్వామి వారి వ్రతం చేయడంతో భక్తులకు సంకల్పించిన కోరికలు త్వరగా నెరవేరుతాయి అని అన్నారు.కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని అర్చకులు చెప్పారు.ప్రతి శనివారం విచ్చేసినటువంటి భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజనవసతి కల్పిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈకార్యక్రమంలో అర్చకులు జయంత్, శుక్లా, చక్రపాణి, బాలాజీ అన్న సత్రం సభ్యులు డాక్టర్ పి.గోపాల్,గాడి సురేందర్,కృష్ణ గౌడు, గోపాలస్వామి,శేఖర్, జగదీష్ కుమార్ ,ఆలయసిబ్బంది బాబయ్య ,శివ కుమార్ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరస్తు శుభమస్తు కళ్యాణమస్తు

### వ్యవసాయ శా ఖా మాత్యులు శ్రీ తుమ్మలకు జన్మదిన శు భాకాంక్షలు.
### తెలిపిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.

**జన సముద్రం న్యూస్ నవంబర్ 15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**




ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేసి జిల్లా ప్రజలతో శహభాష్ అనిపించుకున్న, ముఖ్యంగా భద్రాచలం లో కరకట్ట నిర్మాణం లో పట్టణ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి గా అందరి అభిమానం పొందిన
రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు గౌ. శ్రీ. తుమ్మల నాగేశ్వరరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు శ్రీ సీతారామచంద్రస్వామి వారి శుభాశీస్సు లు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో
శ్రీ తుమ్మల నిండు నూరేళ్లు సుఖ సంతోషాలు, ఉన్నత పదవులు పొందాలని పవిత్ర కార్తీక మాసం సందర్భంగా పార్వతి పరమేశ్వరులను ప్రార్థించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 14**

మహబూబాబాద్ జిల్లా
నెల్లికుదురు మండలలోని మునిగాలవీడు గ్రామానికి చెందిన గరగని కళమ్మ -వెంకన్న దంపతుల కుమార్తైన ప్రవళిక వివాహం రవి కుమార్ గౌడ్ తో శనివారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఏబి.ఫంక్షన్ హాల్ లో జరగగా.ఈ వివాహ వేడుకకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఉమా దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు.. ఈ సందర్భంగా నూతన వధూవరులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు పిల్లా పాపతో సుఖశాంతులుగా ఉండాలని ఆకాంక్షించి ఆశీర్వదించారు.
అనంతరం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వరుడు కొబి - దీప్తి చాందిని తో వివాహం జరగగా.. బొడ వసంత్ లాల్ లీలా దంపతుల ఆహ్వాన మేరకు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఉమా దంపతులు ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శివ పార్వతి కళ్యాణం,

### కాలభైరవ స్వామి ప్రతిష్ఠ మహోత్సవం,

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 15)**





శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ని కాలభైరవ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు,ఆలయ అభివృద్ధికి అవసరమున్నప్పుడు తమ వంతు సహకారాన్ని అందిస్తాం ఆది శ్రీనివాస్ కేకే మహేందర్రెడ్డి,మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికిన ఆలయ కమిటీఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలోని అతి పురాతన శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అవసరమున్నప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు,మొదటగా ఆలయ కమిటీ వారు మంగళ వాయిద్యాలతో వారికి ఘనస్వాగతం పలికారు రాజన్నపేట గ్రామంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం కాలభైరవ స్వామి సంతాన నాగేంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు గత మూడు రోజులుగా జరుగుతున్నాయి, హంపి పీఠాధిశులు విద్యారణ్య విరూపాక్ష పరమహంస శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వాముల కరకములములచే కార్యక్రమంలు నిర్వహించినందుకు ఆలయ కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు,రాష్ట్రంలో రాజన్నపేట గ్రామంలో పాడిపంట ప్రజలందరూ సుఖసంతోషాలతో చూడాలని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామిని కోరుకోవడం జరిగిందన్నారు,సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసినందుకు గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు,ఈ సందర్భంగా రాజన్నపేట దేవాలయ కార్య నిర్వహణ కమిటీ ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు మహోత్సవం సందర్భంగా యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కాలన్యాస నేత్రో అన్నం మహాబలి నివేదన పూర్ణహుతి కలశంలచే మహా కుంభాభిషేకం కార్యక్రమాలను బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ రామకోటి రామచంద్ర శర్మ పర్యవేక్షణలో వైభవంగా జరిపించారు,మూడు రోజులు సువాసిని స్త్రీలచే సౌందర్యలహరి లలితా సహస్రనామ పారాయణములు నిర్వహించారు,కమిటీ వారు పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు, శ్రీ శివ పార్వతి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది అనంతరం స్వామివారి పల్లకి సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రధాన వీధుల్లో అనంతరం ఆలయం వరకు నిర్వహించారు,స్వామి వారిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, ఏజీపీ పసుల కృష్ణ, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్, కొమిరిశెట్టి తిరుపతి , గిరిధర్ బండారి బాల్రెడ్డి , తాజా మాజీ సర్పంచులు రవీందర్ గుప్తా , కదిరే శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్లు మండే శ్రీనివాస్ యాదవ్ శెట్టిపల్లి బాలయ్య మేడిపల్లి రవీందర్ స్థానిక రాజన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు

# స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ మూడో వర్ధంతి ...

### రాయగిరిలో వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ ...

**జన సముద్రం న్యూస్**

**యాదాద్రి భువనగిరి జిల్లా:**






స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ మూడో వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ బ్రెడ్ పంపిణీ అనాధ ఆశ్రమం జరిగింది మాజీ పార్లమెంట్ సభ్యులు సూపర్ స్టార్ కృష్ణ సినీ రంగంలో ఒక అల్లూరి సీతారామరాజు కార్మికుల గురించి ఈనాడు చిత్రం తీసిన ఘనత వ్యవసాయం గురించి పాడిపంటలు చిత్రం మంచి చిత్రాలు తీసిన 365చిత్రాలు తీసిన ఘనత మా తెలుగు చలనచిత్ర రంగంలో 70 ఎంఎం ఈస్ట్ మాన్ కలర్ మరియు స్టీరియో ఫోన్ కి సౌండ్స్ ఎన్నో చిత్రాలు మొదటగా తీసిన వ్యక్తి కృష్ణ ఆపదల్లో ఉన్నవారికి ఆదుకోవడం వరద బాధితుల సహాయం మరెన్నో కార్యక్రమాలు చిత్ర సీమకు పరిచయం చేసినరూ అలాగే వాళ్ళ వారసుడు సూపర్ స్టార్ మహేష్ బాబు పేద ప్రజలకు చిన్న పిల్లలకు 5000 గుండె ఆపరేషన్లు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలో ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించినాడు కొన్ని ఊర్లు దత్తత తీసుకున్నాడు రాబోయే రోజుల్లో ఒక మరెన్నో కార్యక్రమాలు పేద ప్రజలు సహాయ కార్యక్రమాలు చేస్తారని అన్నారు జిల్లా ఫ్యాన్స్ అధ్యక్షులు నాగే ల్లి శ్రీనివాస్ రెడ్డి దండు నరేష్. ఎండి షఫీ కృష్ణ బాలరాజ్ రమేష్ ప్రేమ్ జానీ తుమ్మల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుర్కాశ కుల సంక్షేమం ప్రభుత్వ దృష్టి కోసం ఎదురుచూస్తున్న కష్టజీవులు

**(జనసముద్రం న్యూస్ 16 నవంబర్ 2025 )**



జీవితమంతా రాళ్లు కొడుతూ చెమట చిందిస్తూ ప్రమాదాలు ఎదుర్కొంటూ జీవించే మా తుర్కాశ కమ్యూనిటీ పరిస్థితి ఇప్పటికీ మారలేదు ఎంతో శ్రమ పడుతున్న మా ప్రజల బాధలు ప్రభుత్వానికి స్పష్టంగా కనిపించకపోవడం విచారకరం ఎక్కడో ఒక మూలలో దూళిలో రాళ్ల దగ్గర బండలు పగలగొడుతూ కూలి పనిచేసే మా ప్రజలు ఆవేశం కాదు అభ్యర్థన కాదు కేవలం కనీస సంక్షేమం కోసం చూస్తున్నారు ఈ నేపథ్యంలో మైనార్టీ మంత్రివర్యులు అజారుద్దీన్ ఒక చూపు సానుభూతితో చూడాలని వినమ్రంగా కోరుతున్నాము మా ప్రజల రోజువారి కష్టాలు కుటుంబాల బాధలు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి హృదయాన్ని కదిలించే అంశమే తుర్కాశ కమ్యూనిటీ సంక్షేమాన్ని ఇప్పుడైనా ప్రభుత్వం స్పందించాలి మా తుర్కాశ కమ్యూనిటీ ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్నది ఒక్కటే ప్రభుత్వ దృష్టి కూలీల కష్టం ప్రమాదాలు జీవనోపాధి సమస్యలు దృష్టిలో ఉంచుకొని మాకు మా కులాన్ని గుర్తించి కనీసం కొంత బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలి ఇది మా వర్గానికి ప్రత్యేక అనుగ్రహం కాదు.. జీవన భద్రత కోసం అత్యవసరం.

# జిల్లా కేంద్ర గ్రంథాలయం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ..

### పుస్తక గ్రంథాలయంలో ప్రదర్శన...

**జన సముద్రం న్యూస్**
**యాదాద్రి భువనగిరి జిల్లా :**





58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు 2వ రోజు జిల్లా కేంద్ర పుస్తక గ్రంథాలయంలో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనైనది

ఈ కార్యక్రమాన్ని టిఎన్జీవో రాష్ట్ర నాయకులు శ్రీ మందడి ఉపేందర్ రెడ్డి ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ మాయ దశరథ, భువనగిరి మండల తహసీల్దార్ శ్రీ అంజి రెడ్డి ప్రారంభించినారు . అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశనికి అతిథులుగా భువనగిరి మండల తహసీల్దార్ శ్రీ అంజి రెడ్డి . టీఎన్జీవో రాష్ట్ర నాయకులు శ్రీ మందడి ఉపేందర్ రెడ్డి , పెన్షనర్ సంగం జిల్లా అధ్యక్షులు శ్రీ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి , మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ ఎం సుధీర్ హాజరైనారు. ఈ సమావేశంలో హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ పింగళి వెంకటకృష్ణ రావు రచించిన సుమారు 100 పుస్తకములు అతని కుమారుడు శ్రీ పింగళి పవన్ కుమార్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి బహుకరించినారు . ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించనైనది. ఈ సమావేశంలో వేదికపై ఉన్న అతిథులు అందరూ తమ తమ సందేశాలను వినిపించినారు. చివరిగా అతిథులందరినీ శాలువాలతో సన్మానించనైనది ఇంకా ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు టీ. మధుసూదన్ రెడ్డి జి రాజ్యలక్ష్మి, సిహెచ్ రుకోదర్, కే జంపయ్య మరియు గ్రంథాలయ ఉద్యోగులు మరియు శ్రీ మాటూరి బాలేశ్వర్ ,శ్రీ తాడూరి కిష్టయ్య ,శ్రీ అక్కినేనిపల్లి నరసింహారావు, మరియు లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా శనేశ్వర స్వామి వ్రతాలు....

### 306 మంది దంపతులతో శనీశ్వర స్వామి వ్రతాలు జన్మరత్య గోచార రీత్యా శని గ్రహ నివారణ నిమిత్తమే శనేశ్వర వ్రతాలు...

### ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి...

**జన సముద్రం న్యూస్ 15 నవంబర్ బిజినపల్లి మండలం**





మానవునికి జన్మ రిత్యా గోచార రీత్యా అష్టమ, అర్ధాష్టమ,ఏలినాటి శని గ్రహ ప్రభావం నివారణ నిమిత్తం శనేశ్వర స్వామి వ్రతాలు నిర్వహించడంతో గ్రహశాంతి ప్రాప్తిస్తుందని అన్నారు.

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల నందీశ్వర శనేశ్వర ఆలయంలో కార్తీక చివరి శనివారం నాడు 306 మంది దంపతులతో శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణల మధ్య శనేశ్వర స్వామి వ్రతాలు కన్నుల పండుగగా జరగాయని ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వేద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శనీశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన శనేశ్వర స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. శనీశ్వర స్వామి అనుగ్రహం పొందుటకు స్వామివారికి తిలతల అభిషేక పూజలు చేశారు. స్వామివారి సంపూర్ణ అనుగ్రహం పొందుటకు,తృప్తి చెందుటకు శనీశ్వర స్వామి వ్రతాలు నిర్వహిస్తారని అన్నారు. వేదమూర్తులైన బ్రాహ్మణులు శనేశ్వర స్వామి వ్రతాలు వేద మంత్ర చరణల మధ్య నిర్వహించి స్వామివారి యొక్క కథలను వినిపించారు. అనంతరం వేద ఆశీర్వచనం తీసుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. బ్రహ్మ సూత్రం గల పరమశివుని భక్తులు దర్శించుకున్నారు.ఆలయ ఆవరణలో దేవాలయం, గ్రామస్తులు నిర్వహించిన కార్తిక వనభోజనంలో వేలాదిగా పాల్గొన్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు నీటి వసతి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, అడ్వకేట్ వీరశేఖర్, ప్రభాకర చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమటం ఉమామహేశ్వర్, శాంతి కుమార్, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి, గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దీన్ దయాల్ జి ఫౌండేషన్ ద్వారా ముల్కల ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు7000 రూపాయలు ఆర్థిక సాయం...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భారతీయ జనతా పార్టీ మూడవసారి అధికారం వచ్చిన సందర్భంగా సేవ కార్యక్రమంలో భాగంగా హన్మాన్ వాడ బీజేపీ కమిటీ తరపున ముల్కల ఎల్లమ్మ పరమపదించారు తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి హన్మాన్ వాడ బిజెపి కమిటీ తరపున మరియు దీన్ దయాల్ జి ఫౌండేషన్ తరపున 7000 రూపాయలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వేడి కోటేష్ నరాల మహేష్ తోటకూర శివ గౌటి రాజేష్ కంచనపల్లి కుమార్ వేముల శంకర్ తోటకూర మల్లేష్ పబ్బసాయి బెజ్జబోయిన నరసింహ ఇట్టబోయిన గణేష్ రాగుల సందీప్ గౌలికర్ సాగర్ రాగుల వెంకటేశ్ కౌశిక్ ఎర్ర అయోధ్య %జూ%. వేణు (నిమ్మకాయల) యాట వెంకటేష్ కుక్క దువ్వ శేఖర్ నరాల మల్లేష్ కీర్తి సుజన్ ,కొల్లిపాక బాలరాజ్ పత్తి వినోద్ అన్న బోడ స్వామి కుశంగల రవి మేడబోయిన సాయి కొలిపాక మహేష్ ఇండ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు ..



### ఉచితంగా మందులు పంపిణీ....

**జన సముద్రం న్యూస్**
**యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి పట్టణం హనుమాన్ వాడ ఏడవ వార్డు లొ భారతీయ జనతా పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు యాట వెంకటేష్ ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి మేడి కోటేష్, గౌటి రాజేష్, వేముల శంకర్, నరాల మహేష్, కానుకూర్తి నవీన్, ఎర్ర అయోధ్య, నిమ్మకాయల వేణు, గోపి, బోడ స్వామి, సృజన, కొలిపాక బాలు, మరియు బస్తీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.15)**

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణం బ్రాహ్మణవాడలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడేపల్లి మోహన్ రావు విచ్చేశారు.జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేడేపల్లి మోహన్ రావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన విశ్వహిందూ పరిషత్ ను బలోపేతం చేయాలని అన్ని దేవాలయాల్లో సత్సంగాలు నిర్వహించాలని,దేవాలయం కేంద్రంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.హిందూ సమాజం 1000 ఏళ్ళుగా దాడులను ఎదుర్కొంటూ అజెయంగా నిలుస్తుంది అంటే దైవం మనకు అండగా ఉంది అని తెలిపారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తుపై దృష్టి సారించాలని బజరంగ్దళ్ నషా ముక్త్ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు.ఈ సమావేశంలో




విశ్వహిందూ పరిషత్ యాదాద్రి జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్,సహకార్యదర్శిగా భువనగిరి అంజయ్య,జిల్లా ఉపాధ్యక్షులుగా సుక్కల శ్రీశైలం యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులుగా పద్మ మరియు బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ గా బింగి భరత్,జిల్లా సహా గోరక్ష ప్రముఖ్ గా కూర వెంకటేష్,విశ్వహిందూ పరిషత్ యాదాద్రి ప్రఖండ కార్యదర్శిగా దూశెట్టి పవన్,బజరంగ్దళ్ భువనగిరి నగర సంయోజక్ గా జడల అక్షయ్,సహసంయోజక్ గా విక్రమ్,దుర్గా వాహిని భువనగిరి నగర సంయోజకగా కోల ప్రణీత లను నియామకం చేశారు.ఈ కార్యక్రమంలో మాతృ శక్తి తెలంగాణ రాష్ట్ర




సహా సంయోజక్ సిద్ది శ్రీవాణి,విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి,సహకారదర్శి గరిశ శేఖర్,బురుగు సంతోష్ రెడ్డి,ఉపాధ్యక్షులు అనంతరెడ్డి,సత్సంగ్ ప్రముఖ్ పెదగాని శ్రీనివాస్,అర్చక పురోహిత ప్రముఖ్ ఆకుల అనిల్,విశేష సంపర్క ప్రముఖ్ దొమ్మాటి ప్రసాద్,విహెచ్పి భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్,మాతృ శక్తి జిల్లా సంయోజక బొక్క అరుణ,జ్యోతి,వైజయంతి,బజరంగ్దళ్ జిల్లా కో కన్వీనర్ గోగు రవి,గోరక్ష ప్రముఖ్ నమిలి నవీన్,విశ్వహిందూ పరిషత్ భువనగిరి మండల కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు,భువనగిరి ప్రఖండ పూర్తి సమయ కార్యకర్త పూస శ్రీనివాస్,పోత్నాక్ హేతిష్,తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాజ్ పూర్ గ్రామంలో కోతుల బెడద కోసం గొరిల్లా వేషాధారణ...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉండడంతో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వినూత్న ఆలోచనతో గొరిల్లా వేషధారణకు సంబంధించిన డ్రెస్ ను అందజేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ గ్రామంలోని ఇండ్లలో గాని పళ్ళతోటల్లో రైతులకు ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని దానికోసం కోతుల బెడద రాకుంట చేయడానికి గొరిల్లా వేషధారణ కోతుల బెడద లేకుండా చేశారు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు లాతొ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో భువనగిరి మండల ఎంపీడీవో శ్రీనివాస్ మరియు గ్రామ యువత మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ హౌసింగ్ పథకం

## వీరనారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు శుభారంభం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు ఆద్వర్యంలో

**ఎల్కతుర్తి 15 నవంబర్ (జనసముద్రం)**



ఎల్కతుర్తి మండల పరిధిలోని వీరనారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల ముందు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరి శ్రీ ధర్‌రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ముగ్గు పోసారు. ఈ సందర్భంగా పుల్లూరి శ్రీ ధర్‌రావు మాట్లాడుతూ..గ్రామంలో మొదటి విడతలో ఎక్కువభాగం ఇళ్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు మంజూరు చేస్తాం.ఈ అవకాశాన్ని అందరు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాధవరావు, మొగిలి, లబ్ధి దారులు మండలరాజు, బండ మౌనిక, శ్రీకాంత్, గ్రామస్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో అంగరంగ వైభవంగా బాలల దినోత్సవం..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్15**

మహబూబాబాద్ పట్టణ శివారులోని నర్సంపేట బైపాస్ రోడ్ లో గల స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో 14 నవంబర్ పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ కె చంద్రమౌళి ప్రధానోపాధ్యాయులు దాసరి మధు పూలమాలలతో సత్కరించి , జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించి, సభను ఉద్దేశించి మాట్లాడుతూ కె చంద్రమౌళి కరస్పాండెంట్ బాలల దినోత్సవం విద్యార్థి దశలో ఎంతో కీలకమైనదని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేసిన కృషికి ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ యొక్క బాలా దినోత్సవాన్ని దేశమంతా ఘనంగా జరుపుకుంటారని, నెహ్రూ కి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని, వారిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని అందుకే పిల్లలకి



సరైనటువంటి ప్రాధాన్యతను ఇస్తూ ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు వారి చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని మరొకసారి నెహ్రూ మాటలను గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మది మాట్లాడుతూ పిల్లలకు స్వేచ్ఛ తో పాటు సరియైన బాధ్యతను ఈ సమయంలో నైతిక విలువలను జోడించినప్పుడు మాత్రమే దేశ భవిష్యత్తు అందంగా తయారవుతుందని అందుకోసం ప్రతి యొక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించి తరగతి నాలుగు గోడల మధ్య విద్యార్థుల యొక్క భవిష్యత్తుని తీర్చిదిద్దడానికి శ్రమిస్తున్నారని.. స్వస్తిక్ స్కూల్ యొక్క ప్రతి ఒక్క విద్యార్థిని వారి భవిష్యత్తు నిర్మాణం కోసం నిరంతరం శ్రమిస్తారని అందుకోసం పిల్లలు ఉపాధ్యాయుల యొక్క మార్గదర్శకత్వంలో పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు కోసం వారి భవిష్యత్తు కోసం ఏ విధంగా కష్టపడతారో తెలుసుకొని తదనుగుణంగా పిల్లలు తమ కార్యాచరణను భవిష్యత్తు నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవాలని తద్వారా సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరు ఉపయోగపడాలని అభిలాషించారు. అనంతరం గతంలో జరిగిన పరీక్షలకు ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులను ప్రశంసిస్తూ బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి గేయాలతో, నృత్యం లతో ఆడి పాడి అలరించారు. పాఠశాల వాతావరణమంతా పండగ వాతావరణం లాగా మారి ఆనందోత్సాహాల మధ్య కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె చంద్రమౌళి గారు, ప్రధానోపాధ్యాయులు దాసరి మధు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

# కల్వకుర్తి బీసీ (బాలురు) గురుకులాలో దారుణం

**- ఆట స్థలంలో తల పగిలిన విద్యార్థి**

**- 4 కుట్లతో విద్యార్థి తలకు కుట్లు**

**- రెండు రోజుల క్రితం విద్యార్థులు నవ్వారు అంటూ చితకబాదిన టీచర్**

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ నవంబర్ 15**



బిసి గురుకుల (బాలురు) పాఠశాలలో విద్యార్థి తల పగిలిన సంఘటన నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది.ఈ విషయం పై బిసి సంఘ నాయకుడు మణికంఠ స్పందించి శనివారం పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడే ఉన్న విద్యార్థి తల్లిదండ్రులను విషయం అడిగి తెలుసుకున్నాడు. విషయం పై ఆరా తీయగా టీచర్లు అందరూ నాకేం తెలియదు అంటూ బుకాయించడంతో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఫోన్ లో మాట్లాడి నిర్లక్ష్యంగా ఉన్న టీచర్లను సస్పెండ్ చేయాలని అన్నారు. అదేవిధంగా వంటశాలను పరిశీలించి నాణ్యత లేని సన్న బియ్యం విద్యార్థులకు ఎలా వండి పెడతారని మండిపడ్డాడు.

# మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసిన బేతోలు గ్రామ ప్రజలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 15**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో అమృత్ 2.0 మంచినీటి పథకం పేరుతో మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డుకు సంబంధించిన సీసీ రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వుతున్న కాంట్రాక్ట్ దుర్వినియోగం పై విచారణ గురించి.

మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా మంచి నీటి శాశ్వత పరిష్కారం కోసం 2500 వేల మీటర్స్ తో 30 లక్షల రూపాయల అంచనా తో ప్రతి ఇంటింటికి నల్లతో పాటు 24/7 వాటర్ సప్లై చేసే పథకం ద్వారా పైలెట్ ప్రాజెక్టు కింద బేతోలు గ్రామంలో పైప్ లైన్ పనులు ప్రారంభించి సుమారు నాలుగు నెలల నుండి జరుగుతున్నవి. పైప్ లైన్ పనులు కొరకు



జెసిబి ద్వారా గుంతలు తొవ్విస్తున్న కాంట్రాక్ట్ ఇష్ట రాజ్యాంగ సీసీ రోడ్లను తొలగించుకుంటూ రోడ్లను డ్యామేజ్ చేస్తు గ్రామంలో నల్ల నీరు వచ్చే పైపులు లైన్ పగలగొట్టి ప్రజలకు ఇబ్బందులు ఇబ్బందులు కల్పిస్తున్న కూడా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాంట్రాక్టుకు సహకరిస్తున్నారు . అధికారులు అలాగే పైప్ లైన్ ను తన ఇష్టం వచ్చినట్టు తోవ్వుతున్నాడు . నాణ్యత జరగడం లేదు ఇష్ట రాజ్యాంగ కాంట్రాక్టు అమృత్ 2.0 పథకం పైప్ లైన్ పనులు నాలుగు నెలల నుండి పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తున్నాడు సదరు కాంట్రాక్టర్ ప్రజల ప్రాపర్టీ ని ధ్వంసం చేసి రోడ్లను డ్యామేజ్ చేస్తున్న తనపై విచారణ జరిపించి చర్యలు తీసుకొని అమృత్ 2.0 పథకం పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు సహకరించాలని కోరుచున్నాము .

**బేతోల్ గ్రామ ప్రజలు**

గద్దపాటి సంతోష్. షేక్ ఖాదర్ బాబా. పాల్వాయి సుధాకర్. ఏర్పుల రాజు. ఆదిముల్ల హుస్సేన్ గద్దపాటి వేణు కుమార్. జినుక ఎల్లయ్య. షేక్ జావిద్. సుధన బోయిన వెంకన్న. షేక్ ఆఫ్రిద్. గుండెపలి నవీన్. ఏర్పుల ప్రశాంత్.

# టీఎస్ యుటిఎఫ్ గంగారం మండల కమిటీ ఎన్నిక



ప్రధాన కార్యదర్శి



బత్తుల శ్రీనివాస్ అధ్యక్షులు

**మహబూబాబాద్ జిల్లా**

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం నవంబర్ 15**

ఈరోజు గంగారం మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్ పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ గంగారం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా భానాథ్ ఇరులాల్ ఉపాధ్యక్షులు చుంచా శ్రీనివాస్ వట్టం అనూష కోశాధికారి బంగారి లలితా దేవి. కార్యదర్శులు సువర్ణపాక సమ్మయ్య జి అరుణ బి సుజాత టి సుకన్య ఆడిట్ కమిటీ సభ్యులుగా వజ్జ చంద్రకళ సువర్ణపాక చిన్న జగ్గయ్య లను ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వాల్సిన డి ఏ లను వెంటనే ఇవ్వాలని పెండింగ్ బిల్స్ అన్నింటిని కూడా వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు మల్కం వీరస్వామి వేలుబల్లి ఎంపీపీఎస్ హెడ్మాస్టర్. ఈసం నరసింహారావులు పాల్గొన్నారు.

# అనుమతులు ఒకచోట,,మట్టి తవ్వకాలు మరోచోట,,

లావాని పట్టా భూముల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఎమ్మార్వోకు ఫిర్యాదు,, మట్టి త్రవ్వకాలు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించిన భీమారం మండలం ఆర్ఐ,, జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 15: భీమారం మండల కేంద్రంలో మట్టి తవ్వకాల అనుమతుల పేరిట ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలను చేపడుతున్నారని భీమారం గ్రామానికి చెందిన జలంపల్లి కిషోర్, జలంపల్లి భాస్కర్ అనే వ్యక్తులు శనివారం రోజున భీమారం తహసిల్దార్ ఎం. సదానందం కు ఫిర్యాదు చేశారు, భీమారం గ్రామానికి చెందిన జలం పెల్లి కిషోర్, జలంపల్లి భాస్కర్ లు, మాట్లాడుతూ భీమారం గ్రామ శివారులో ని చెలిమెల వాగు ప్రాంతంలో ఉన్న భూములు



అన్ని లావాని పట్టా భూములు కానీ, భీమారం శివారు సర్వేనెంబర్ 126,181, పట్టా భూముల నుండి మట్టి త్రవ్వకాలు చేపడతామని కొందరు వ్యక్తులు మైనింగ్ అధికారుల నుండి పర్మిషన్ తీసుకుని, సర్వేనెంబర్ 133(లావాని పట్టా) నుండి జెసిబిల ద్వారా మట్టిని తవ్వి రాత్రి వేళలో లారీలలో తరలిస్తున్నారని కాబట్టి ప్రభుత్వాధికారులు స్పందించి చర్యలు



తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు, భీమారం మండలరెవెన్యూ ఇన్స్పెక్టర్ రజిత ను అక్రమ మట్టి తవ్వకాలపై అడగగా క్షేత్రస్థాయిలో మైనింగ్ అధికారులు అనుమతులు ఇచ్చిన చోట కాకుండా వేరే కాడ తవ్వకాలు చేపట్టడంతో జిల్లా మైనింగ్ అధికారులకు సమాచారం అందించనున్నట్టు, తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోబడతాయని అన్నారు

జనసముద్రం
ఆదివారం నవంబర్ 16 2025

# బయ్యారంలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా
వేడుకలు ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 15

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) తెలంగాణ ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ బిర్సా ముండా జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది... ముఖ్య అతిథిగా ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ ( జేఏసీ ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్ చైర్మన్ పాల్గొని బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ....

18వ శతాబ్దంలోనే క్రైస్తవ మిషనరీల పై విరుచుకుపడిన గిరిజన విప్లవ శంఖం!రౌద్ర రూపమెత్తిన కొదమ సింహం !ఎరుపెక్కిన అరణ్య నేత్రం! మత మార్పిడి గ్యాంగుల కు వెన్నులో వణుకు పుట్టించిన ఆదివాసి సింహం! రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం! బిర్సా ముండా రాజ్యాన్ని ఏర్పాటుకు ఉద్యమించిన మహానేత చిత్రపటానికి పార్లమెంట్ సెంట్రల్ హాల్లో చిత్ర పటానికి స్థానం సంపాదించుకున్న జార?ండ్ విప్లవ కెరటం!ముండా ఆదివాసీల ఆరాధ్య దైవం! వారి ఉద్యమాలే భారత దేశానికి స్ఫూర్తి అక్రమ



మతమార్పిడుల పై పోరాడ కారాగారంలో 21సంవత్సరంలోనే అసువులు బాసిన ఆదివాసి విప్లవ వీరుడికి ఘన నివాళులు అర్పించారు..

నాన్ ట్రైబల్ మతాలు వద్దు, ఆదివాసిలు పూజించేటటువంటి ప్రకృతి పంచభూతాలు ముద్దు అని, అమాయక ఆదివాసీలను మతాల పేరుతోటి గ్రామాల్లోకి చొరబడి,మార్చి,శాంతియుతంగా ఒకే తాటి,మాట మీద సంస్కృతి సాంప్రదాయాలు ఆచరిస్తూ జీవిస్తున్న ఆదివాసీలను విభజించి పాలించి వేరుచేస్తున్నారని, భూములు,నీరు, అడవిని ప్రకృతి సంపదను దోచుకు వెళ్తున్నారని మన సత్య, ధర్మబద్ధమైన జీవన విధానమే ముద్దు అని విరోచిత పోరాటం చేసి వీరమరణం పొందిన భగవాన్ బిర్సా ముండా వీరునికి విప్లవ జోహార్లు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం విరోచిత పోరాటాలకు భయపడి భయంతో చట్టాలు చేసింది,నేడు మనం అనుభవిస్తున్న చట్టాలు వారి యొక్క పోరాట ఫలితమే వారి యొక్క నెత్తుటి మరకలే నేడు అనుభవిస్తున్న ఫలాలు హక్కులు, ఇది చరిత్ర చెబుతున్న సత్యం , మన ఆదివాసి ఆచార్య వ్యవహారాలు,సంస్కృతి సాంప్రదాయాలు పాటించకుంటే నేడు చట్టాలు వచ్చేవి కావు,హక్కులు దక్కేవి కావు,మనం మన సంస్కృతి సాంప్రదాయాలు పాటించకపోవడం అంటే వీరుల పోరాటాన్ని విస్మరించడమే,వారి ఆత్మలు గోసిస్తాయి, అదే స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్రంలోని లంబాడి/బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఉద్యమంలో ఆదివాసి సమాజం ముందుకు సాగి మన రిజర్వేషన్ కాపాడుకోవాల్సిన బాధ్యత ఆదివాసికర్షకులు,కార్మికులు, ఉద్యోగులు,నిరుద్యోగులు యువత పైన ఉన్నదని వారన్నారు.

ఈ కార్యక్రమంలో వర్స ప్రకాష్ బయ్యారం మండల జేఏసీ చైర్మన్, అలెం కృష్ణ జేఏసీ వైస్ చైర్మన్,ఈసం వెంకన్న జేఏసీ నాయకులు, మంకిడి సురేష్, మెస్సు రాజశేఖర్,ఇర్ప రాజేష్, అలెం,హరీష్, చాట్ల సంపత్, కోర్స నరేష్, వట్టం శ్రీను, అలెం బిక్షం, చీమల కృష్ణ ,చీమల సందీప్ తదితరులు పాల్గొన్నారు....

# భగవాన్ బిర్స ముండా 150వా జయంతి ఉత్సవాలు

జన సముద్రం తాడ్వాయి మండల ప్రతినిధి దుబాసి సుధాకర్ నవంబర్ 15

ఈ రోజు కాల్వపల్లి గ్రామంలో 150వ భగవాన్ బిర్సముండా జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను గారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఒక మహనీయుడి 150 వ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు మనం ఇక్కడ సమావేశమయ్యాము. ఆయనే గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక, స్వాతంత్ర్య సమరయోధుడు, భగవాన్ బిర్సా ముండా.ప్రతి సంవత్సరం నవంబర్ 15న మనం జరుపుకునే ఈ బిర్సా ముండా జయంతిని భారత ప్రభుత్వం జన జాతీయ గౌరవ్ దివస్ (గిరిజన గౌరవ దినోత్సవం)గా ప్రకటించి, గిరిజన సమాజం దేశానికి చేసిన గొప్ప సేవలను, త్యాగాలను స్మరించుకుంటోంది.

## బిర్సా ముండా ఎవరు....?

బిర్సా ముండా 1875వ సంవత్సరం నవంబర్ 15న ప్రస్తుత జార?ండ్‌లోని ఉలిహాతు గ్రామంలో జన్మించారు. ఆయన కేవలం 25 సంవత్సరాలు మాత్రమే జీవించినప్పటికీ, బ్రిటీష్ సామ్రాజ్య పాలనలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని, దోపిడీని ఎదిరించి ఉల్గులన్ (గొప్ప తిరుగుబాటు) అనే ఉద్యమానికి నాయకత్వం వహించి చిరస్మరణీయమైన చరిత్రను సృష్టించారు.

గిరిజన సమాజం ఆయనను సాక్షాత్తు "ధర్తీ ఆబా" (భూమికి తండ్రి / భూమి దేవుడు) గా భావించి పూజించేది.




## బిర్సా ముండా పోరాటం

బిర్సా ముండా పోరాటం మూడు ప్రధాన అంశాల చుట్టూ కేంద్రీకృతమై ఉంది:

భూమి హక్కుల పరిరక్షణ: అటవీ సంపద, భూమిపై గిరిజనులకు ఉన్న హక్కులను బ్రిటీష్ పాలకులు, స్థానిక భూస్వాములు లాక్కోవడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. తమ భూమిని తామే సాగుచేసుకునే హక్కు కోసం పోరాడారు.

సాంస్కృతిక పరిరక్షణ: క్రైస్తవ మిషనరీల మత మార్పిడులు, గిరిజన సంస్కృతిపై జరుగుతున్న దాడిని ఎదుర్కొని, వారి ఆచారాలు, సంప్రదాయాలను కాపాడాలని ఉద్బోధించారు.

సామాజిక సంస్కరణ: ఆయన కేవలం రాజకీయ నాయకుడిగానే కాక, సమాజంలో నెలకొన్న దురాచారాలకు వ్యతిరేకంగా, నైతిక విలువలతో కూడిన జీవనాన్ని ప్రోత్సహించారు.

నేటి తరానికి స్ఫూర్తి

బిర్సా ముండా జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి శిఖరం. ఆయన పోరాటం నుండి మనం నేర్చుకోవలసిన ముఖ్య విషయాలు:

నిర్భీతి: అతి చిన్న వయసులోనే అపారమైన శక్తిగల బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి నిలబడటం ఆయన ధైర్యానికి నిదర్శనం.

ప్రకృతి ప్రేమ: గిరిజన సమాజం ప్రకృతితో



మమేకమై జీవిస్తుంది. ఈ ఆధునిక ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ ఆవశ్యకతను ఆయన జీవితం మనకు గుర్తు చేస్తుంది.

ఐక్యత: గిరిజన తెగలన్నింటినీ ఏకం చేసి, తమ హక్కుల కోసం పోరాడేలా చేయడంలో ఆయన చూపిన నాయకత్వం, ఐక్యత యొక్క శక్తిని తెలియజేస్తుంది.

భగవాన్ బిర్సా ముండా మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో అడవి బిడ్డలు చేసిన త్యాగానికి, పోరాటానికి నిలువెత్తు సాక్ష్యం. ఆయన వారసత్వాన్ని మనం గౌరవించాలి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి.

ఈ జన జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా, బిర్సా ముండా చూపిన ధైర్యం, సత్యం, న్యాయం అనే మార్గంలో మనం కూడా నడుస్తామని ప్రతిన బూనుదాం.

ఈ కార్యక్రమంలో తుడు0దెబ్బ జిల్లా డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్ కళాబృందం మధు గ్రామ పెద్దలు సిద్ధబోయిన నరసింగరావు తేజమూర్తి కొప్పుల కృష్ణారావు యాలం రవి తిప్పనపల్లి అల్లెం రమేష్ ఎల్లాస్వామి మడప దేవయ్య యూత్ కుడుముల రాజు అల్లెం సతీష్ స్వామి సమ్మయ్య నరేష్ మహిళా సంఘాలు కొప్పుల స్వాతి హేమలత లు తదితరులు పాల్గోన్నారు

# పాలకులు మారిన ప్రజల బతుకులు మారలే



## ప్రజల కష్టమంతా విద్య వైద్యానికి సరిపోవడం లేదు
## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.15)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా,పాలకులు మారిన ప్రజల యొక్క ఆర్థిక,సామాజిక పరిస్థితుల్లో మార్పు మాత్రం రాలేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు.ప్రజలు ఆరు కాలం కష్టపడితే వచ్చిన డబ్బులు మొత్తము విద్యా,వైద్యానికి సరిపోవడంలేదని ఆవేదన వెలిబుచ్చారు.శనివారం రోజున భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కాపురాలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని,గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఒక్కరి కూడా ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు అంటున్నారు తప్ప,ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి అందరికీ ఇండ్లు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు.ఇంకా అనాజిపురం గ్రామంలో చాలా వార్డులలో మురికి కాలువల సమస్య ప్రధానంగా ఉన్నదని,వాటికి తక్షణం నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని అన్నారు.ఇండ్లపై నుండి విద్యుత్తు లైన్లు పోవడం వల్ల ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారని,అన్ని వార్డులను సర్వే చేసి ఇండ్ల పైనుండి వెళ్లిన విద్యుత్తు లైన్లను తొలగించాలని అధికారులను కోరారు.ప్రభుత్వము ప్రధానంగా ప్రజలకు అత్యంత కీలకంగా ఉపయోగపడేది విద్య,వైద్యమని చాలా మంది పేదలు తమ పిల్లలను ప్రైవేటు రంగంలో డబ్బులు పెట్టి చదివించలేక,ప్రైవేటు వైద్యము చేయించుకోలేక అప్పుల పాలవుతున్నారని,చివరికి ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వము విద్య,వైద్యము ప్రభుత్వ రంగంలో అందించాలని,ప్రజల యొక్క సామాజిక,ఆర్థిక స్థితిగతులలో మార్పు రావడానికి తగిన చర్యలు చేపట్టాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్,మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి,శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశ్,సభ్యులు బొల్లెపల్లి స్వామి,గంగాధరి రాజు,గంగాదారి భాను ప్రకాష్,వెంకట్ స్వామి,మహేందర్,యండి అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# చింపాజీ వేషాధారణ వస్త్రాలను అందజేసిన డా.ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.15)జనసముద్రం న్యూస్ భువనగిరి:-



పట్టణాల్లో పల్లెల్లో రైతుల పంటలు ప్రజలపై దాడులు చేస్తూ అలజడి సృష్టిస్తున్న కోతులను నివారణ కోసం భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో సామాజికవేత్త డా.ర్యాకల శ్రీనివాస్ వినూత్న పద్ధతిలో కోతులను నివారించడానికి ఒక ప్రత్యేక వ్యక్తి నియమించి అతనికి గ్రామం తరపున చింపాంజీ దుస్తులు ధరించి తిరుగుతూ కోతులను పారదోలారు.చింపాంజీ వేషాలను చూసి కోతులు భయపడి గ్రామం నుండి వెళ్లిపోవడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు డా.ర్యాకల శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మండలం ఎంపీడీవో శ్రీనివాస్ మరియు గ్రామ యువత మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీ నాయక్..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 15



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో నిర్మించిన బాయ్స్ హాస్టల్ను ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ గారు ప్రారంభించారు. కొత్త భవనం ప్రారంభంతో వసతి సమస్యలు తగ్గుతాయని మెడికోలు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగత ప్రభుత్వ కాలంలో చేపట్టిన , పనులు పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.వసతి సదుపాయం లేక పలువురు మెడికోలు బయట ప్రైవేట్ గదులు తీసుకుని అధిక అద్దెలు చెల్లించాల్సి వచ్చిన పరిస్థితిని నుండి ప్రభుత్వం సొంత హాస్టల్ నిర్మించి సమస్యలు తీర్చిదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని,రేవంత్ ప్రభుత్వం లో విద్య,వైద్యం కు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా
జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం నవంబర్ 15.




ఈరోజు గంగారం మండల కేంద్రంలో బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఆదివాసి ఉద్యోగ సంఘాల మరియు ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సువర్ణపాక పాపారావు ఆట రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బూరక యాదగిరి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజరై ప్రసంగించారు గిరిజనుల హక్కుల సాధనకు బిర్సా ముండా చేసిన పోరాటం నేటి తరానికి దిశా నిర్దేశం చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగ సంఘాల నాయకులు చుంచా శ్రీనివాస్ ముడిగా రామచందర్ చుంచా మహేందర్ వెంకటేశ్వర్లు సుధాకర్ రమేష్ తుడుం దెబ్బ మండల నాయకులు పెనక వెంకన్న ఈసం శ్యామ్ రావు బుర్కా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

దేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గాంధీభవన్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయ నాయకుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, నెహ్రూ గారి స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకున్నారు. ఆయన పథం దేశనిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. నెహ్రూ జయంతి అదే సమయంలో దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నందున చిన్నారులందరికీ ప్రమోద్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత భవిష్యత్తు అయిన పిల్లలు విజ్ఞానంలో, సృజనాత్మకతలో ముందుకు సాగాలని, వారి కలలు నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాచమల్ల రమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# మూలపేటగ్రామ పంచాయతీ, మర్రిపాలెంలో సీసీ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్:నవంబర్,తేది 15**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం,మూలపేట గ్రామపంచాయతీ పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో నిర్మించదలచిన సీసీ డ్రైనేజ్ పనులకుశనివారంశంకుస్థాపనకార్యక్రమంనిర్వహించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి శంకుస్థాపన కార్యక్రమం చేసారు. కార్యక్రమంలోపంచాయతీఅభివృద్ధిఅధికారి ఎస్.రవీంద్ర, వైస్ సర్పంచ్ బుక్క చంటి,వార్డు సభ్యురాలు అరిమెల లక్ష్మి,పీసా ఉపాధ్యక్షులు దేపూరి రాజబాబు, కార్యదర్శి అరిమెల సతీష్,చింతపల్లి మార్కెట్ డైరెక్టర్ గన్రంగి రాజేశ్వరి,కూటమి నాయకులు శ్రీరాములు,చలపతిరావు, బిత్తర దేవి తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు బిత్తర కళ్యాణం,గన్రంగి రాజు, భీమవరపు శారద,దేవోజీ చిన్నదేముడు, దేపూరి పోతురాజు, కె.నూకరాజు,రమణ,పవన్ మొదలైన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ, “ఈ ఆర్థిక సంవత్సరంలో మూలపేట మరియు మర్రిపాలెం గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. వాటిలో భాగంగా ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు ఇనుప మెట్లు నిర్మాణం ఇప్పటికే పూర్తి చేశాం. ప్రజల అవసరాలు, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని అభివృద్ధికార్యక్రమాలుకొనసాగిస్తాం”అని తెలియజేసారు.

# రొబ్బసింగి ప్రాథమిక పాఠశాలలో స్వర్గీయ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు.

**కొయ్యూరుజన సముద్రం న్యూస్.నవంబర్, తేది 15**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని ఎంపీపీ స్కూల్, రొబ్బసింగిలో ఆదివాసీ మహానాయకుడు స్వర్గీయ బిర్సా ముండా గారి 151వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరిపారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పంతులు బాబు మాట్లాడుతూ బిర్సా ముండా జీవిత విశేషాలను విద్యార్థులకు పరిచయం చేసి,బ్రిటిష్ దమనానికి వ్యతిరేకంగా జల్-జంగిల్-జమీన్ కోసం చేసిన పోరాటాన్ని వివరించారు.

తరువాత గ్రామంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు బిర్సా ముండా నినాదాలతో పాల్గొన్నారు.

కార్యక్రమంలో ముర్ల రాజబాబు, గోరా పంతులు బాబు,



ఎస్ఎంసీ చైర్మన్ పంద్ర చిన్నబ్బాయి, గ్రామ పెద్దలు పంద్ర వెంకట్రావు, పంద్ర గంగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బిర్సాముండా ఆశయాలు నెరవేర్చాద్దాం




**జనసముద్రం న్యూస్,నవంబర్, తేది 15**

అల్లూరి జిల్లా, చింత పల్లి భగవాన్ బిర్సాముండా ఆశయాలు నెరవేర్చాద్దామని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు.

భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా విశాఖపట్నం గిరిజన భవన్ లో జరిగిన జాతీయ సదస్సులో బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాజబాబు మాట్లాడుతూ భగవాన్ బిర్సాముండా పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు పోరాటాలు చేయాలని,ఆదివాసీలు ఏ హక్కులు,చట్టాలు కోసం పోరాటం చేస్తున్నారో,వారి సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకునేందుకు కూడా సాంస్కృతిక ఉద్యమాలు కూడా చేయాలని,ఆదివాసీ భాషలనురక్షించేందుకు కృషి చేయాలని,పరాయిపాలనకు వ్యతిరేకంగా బిర్సాముండా పోరాటం జరిగిందని,ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీ హక్కులు,చట్టాలు రక్షించుకొనేందుకుఆదివాసీలు,ఆదివాసి శ్రేయోభిలాషిలు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐబిఎస్పీ నేషనల్ కో ఆర్డినేటర్ పూర్ణచంద్రరావు,మాజీ శాసనసభ్యులు లకే రాజరావు,చందా లింగయ్యదొర, ఆదివాసీసంక్షేమ పరిషత్తు ఉపాధ్యక్షుడు వాబాయోగిలతో ప్రొఫెసర్స్,న్యాయవాదులు,ప్రజా సంఘాలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగముని రెడ్డి మాతృమూర్తి భౌతిక కాయనికి నివాళులర్పించిన మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ నవంబర్ 15**

లక్కిరెడ్డిపల్లె మండలంలోని కోణం పేట గ్రామం కొండావాండ్లపల్లికి చెందిన నాగముని రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ(85)శుక్రవారంఅనారోగ్యంతోమృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి,, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ కొండా ప్రసాద్ రెడ్డి లు శనివారం లక్ష్మమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే గ్రామానికి చెందిన కొండా జయరాం రెడ్డి కొండా లక్ష్మిని ఆరోగ్య సమస్యలతో ఉంటే వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు

వీరితోపాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం కు డస్ట్ బిన్లు వితరణ




**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 15**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని స్థానిక వడ్డెర బజార్ లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంకు ఎన్ టి పి సి ఆధ్వర్యంలో రెండు డస్ట్ బిన్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టిపిసి డిజిఎం దివాకర్ మాట్లాడుతూ... ఎన్ టి పి సి ఆధ్వర్యంలో తాళ్లపల్లి, భైరవుని పాడు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. మాచర్లలోని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి తమ సంస్థ సహకారం అందించిందని పేర్కొన్నారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవాలయం కు డస్ట్ బిన్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పుతోళ్ల గోవిందరాజులు, కమిటీ సభ్యులు ఓరుగంటి చెన్నకేశ్వరావు, కొమెర శ్రీనివాసరావు, ఉప్పుతోళ్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 31వరోజు అన్నదాన కార్యక్రమంలో సత్తి నాగిరెడ్డి శ్రీమతి మంగయ్యమ్మ దంపతులు చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:15**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీవారు ఏర్పాటు చేశారు.

31వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా సత్తి నాగిరెడ్డి శ్రీమతి మంగయ్యమ్మ దంపతులు వారి కుమారుడు1శ్రీనివాసరెడ్డి శ్రీమతి పుష్ప దంపతులు 2.సాంబశివారెడ్డి శ్రీమతి సత్యశ్రీశాంతి దంపతులు వారి మనవడు జానికిరామారెడ్డి,మనవడు కొవ్వూరి అయ్యప్ప సతీష్ రెడ్డి శ్రీమతి మౌనిక దంపతులు వారి మనవరాలు 1.విజయదుర్గ 2.నాగశ్రీ మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

# కొత్తకోడూరులో అంగరంగ వైభవంగా శివలింగం నందీశ్వరుడు నాగ ప్రతిష్ట

**- శివనామ స్మరణతొ కార్తీక పౌర్ణమి మాసంలో విగ్రహ ప్రతిష్ట**

**- భక్తజనులతో శివనామ స్మరణముతొ మారుమరోగిన కొత్తకోడూరు**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్**
**నవంబర్ 15 జనసముద్రం న్యూస్**

అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణం నందు కొత్త కోడూరులో కార్తీక పుణ్య మాసం శనివారం రోజు నూతనంగా నిర్మించిన పీఠంపై శివలింగం, నందీశ్వరుడు నాగ ప్రతిమల ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది . కొత్త రామాలయ సమీపంలో నూతనంగా శివ లింగం నాగ ప్రతిష్ట కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం పురోహితుల ఆధ్వర్యంలో స్థానికులు దాతల సహకారంతో చేయించిన శివలింగం నాగ ప్రతిమలను తీసుకొచ్చి కలశ స్థాపన, హోమం , అభిషేకం, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి ఘనంగా ప్రతిష్ఠించారు ఈ కార్యక్రమానికి కొత్త కోడూరు వాసులు పాల్గొని శివనామస్మరణతో కార్తీక మాసంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు.

అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొత్త యువకులు సుబ్రమణ్యం ఆచారి, సాయి ,సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, శివరాజు, శివరాం, కార్తీక్, రమణ స్థానికులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.



# ఏకపక్ష ధోరణిలో ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు

**అన్నమయ్య జిల్లాఇన్చార్జిన్ న్యూస్**
**నవంబర్ 15 జనసముద్రం న్యూస్**

కడప:- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు దాదాపు 16 సంవత్సరాలు తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏపీ ఫార్మసీ కౌన్సిల్ కు ఎన్నికలు నిర్వహిస్తోంది, ఇందులో భాగంగా డీ అంటే డి అంటూ అనర్హ వర్గం ఒకవైపు మరియు క్వాలిఫైడ్ ఫార్మసిస్టుల వర్గం మరోవైపు రెండు ప్యానెళ్ళు గా విడిపోయి ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ పడుతున్నాయి. ఇందులో భాగంగా ఫార్మసిస్టు ఓటర్ల జాబితా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు ఒక సిడి ద్వారా ఎన్నికల ప్రచారం కోసం ఇవ్వడం జరుగుతోంది, అయితే ఈ జాబితాలో ఫార్మసిస్టు ఓటర్ల యొక్క మొబైల్ నెంబర్లు ఇవ్వడానికి ఏపీ ఫార్మసీ కౌన్సిల్ నిరాకరిస్తోంది, ఫార్మసిస్టుల మొబైల్ నెంబర్లు పర్సనల్ డేటా అంటూ తమ ఏకపక్ష ధోరణిని కప్పిపుచ్చుకుంటోంది. ఇది ఇలా ఉండగా ఒక అనర్హ వర్గం వారు ఔషధ నియంత్రణ శాఖ నుండి అక్రమ మార్గాలలో ఫార్మసిస్టుల మొబైల్ కాంటాక్ట్ వివరాలు సంపాదించి ఫార్మసిస్టు ఓటర్లను



నేరుగా ఓట్లు వేయమని మొబైల్ కాల్స్ మరియు వాట్సాప్ ద్వారా అభ్యర్థిస్తున్న పరిస్థితి, మరోవైపు ఏపీ ఫార్మసీ కౌన్సిల్ అందజేసిన ఫార్మసిస్టుల మొబైల్ కాంటాక్ట్ వివరాలు లేవని ఫార్మసిస్టులను ఓట్లు అభ్యర్థించే పరిస్థితి మాకు లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహిస్తూ ఉంటే ఇటువంటి పరిస్థితి చూస్తుంటే ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు ఏకపక్షంగా జరిగేలా ఉన్నాయని క్వాలిఫైడ్ ఫార్మసిస్టులో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కొత్తమాసు దినేష్ ఐఏఎస్ ని సంప్రదించిన ఏపీ ఫార్మ జేఏసీ నాయకులు డా. సింగనమల సుమన్ మోడీ, డా. సురేష్, జగదీష్, రాధా కృష్ణ , నరసింహ తదితరులు క్వాలిఫైడ్ ఫార్మసిస్టులు దాఖలు చేసే నామినేషన్లతోపాటు మొబైల్ నెంబర్లతో కూడిన ఓటర్ల లిస్టు సిడి లో పొందుపరిచి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఫార్మసిస్టుల మొబైల్ నెంబర్లు పర్సనల్ డేటా కిందికి రావని, ఫార్మసిస్టులు కమ్యూనిటీ హెల్త్ కేర్ సర్వీసు అందించే వైద్య ఆరోగ్య రంగా నిపుణులని, ఎమర్జెన్సీ సమయాలలో ఫార్మసిస్టులు ప్రజలకు 24X7 ఎల్లవేళలా అందుబాటులో ఉండాల్సిన వృత్తి నిపుణులని, పోలీసు శాఖ కూడా ఎమర్జెన్సీ సమయాలలో మందుల సరఫరాకు ఇబ్బంది జరగకూడదని మందుల షాపుల జియో లొకేషన్ తో పాటు మొబైల్ నెంబర్లనుపోలీసుమొబైల్అప్లికేషన్లోపొందుపరిచింద ని. ఫార్మసిస్టులో మొబైల్ నెంబర్లు 8(1)(j) కింద కూడానిరాకరించడానికి వీలులేదని న్యాయనిపుణులు అంటున్నారు.

# ఒంటిమిట్టసబ్ ఇన్స్పెక్టర్ . ప్రణయ్ కుమార్ రెడ్డి. 27 వజన్మదిన సందర్భంగా. గొప్ప అన్నదాన కార్యక్రమం శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య ఆధ్వర్యంలో.



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 15 :**

ఏకశిలా నగరం ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఒంటిమిట్టచెరువు కట్టమీద వెలిసిన శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో శనివారంనాడు.అయ్యప్పస్వాములకు.బాటసారులకు . అనాధలకు అభాగ్యుల కోసం గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అయ్యప్ప స్వాముల గురు స్వామి నిత్యానంద రెడ్డి ప్రణయ్ కుమార్ రెడ్డికి శాలువా కప్పి అయ్యప్ప స్వాముల తరఫున సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రణయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం కట్టమీద వెలసిన శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం నందు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని అందరి ఆకలి తీర్చే పుణ్యకార్యాన్ని ప్రతి వారం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు. మరియు బాటసరులు ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# : పెనమలూరు మండలం గంగూరులో బిజెపి నాయకుడు దౌర్జన్యం. బిజెపికి చెందిన కిలారు దిలీప్ కనుసన్నల్లో కబ్జా.


**జనసముద్రం న్యూస్,నవంబర్ 15,కృష్ణా జిల్లా బ్యూరో ఇంచార్జ్,పెనమలూరు నియోజకవర్గం,కృష్ణా జిల్లా**

కందిమళ్ల రాజరాజేశ్వరి అనే మహిళ ఆస్తిని సొంత చెల్లెలు అయిన చెరుకూరి విజయేశ్వరి, కిలారు అమరేశ్వరి మరియు అమరేశ్వరి భర్త కిలారు దిలీప్ కుమార్అనేవారుకబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్నారని బాధితురాలు మీడియా ముందు వాపోయారు. ఈ ఆస్తి తన పిన్ని వల్ల సంక్రమించిందని తెలిపారు. తనకు విజయేశ్వరి, దిలీప్ ల నుంచి ప్రాణహాని ఉందని, గతంలో తన భర్త పై కూడా దాడి చేశారని అన్నారు.వీరిపైన పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులుఎటువంటిచర్యలుతీసుకోలేదని తెలిపారు.. 2020 డిసెంబర్లో స్వయంగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఈ స్థలం రాజేశ్వరి కి చెందుతుందని రెవెన్యూ అధికారులు ఎండార్స్మెంట్ కూడా చేసినట్లు ఆమె తెలిపారు బదిలీ చేయగా అప్పటి తాసిల్దార్ ఈ భూమి నాకే చెందుతుందని ఈనాడు దినపత్రిక వ్యవస్థాపకుడు చెరుకూరి రామోజీరావు కోడలు



చెరుకూరి విజయేశ్వరి నా స్థలంలో ఈనాడు కార్యాలయం కానీ ప్రియా పికిల్స్ సంస్థ గాని పెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నట్లు తెలిపారు.

నిన్న ఈ ప్రాంతానికి వచ్చి పరిశీలించగా గోడలు, రేకులు, మొత్తం కూల్చివేశారని ఎందుకు



L.Dis.No. 825/2020

తహశీల్దార్ వారి కార్యాలయము
పెనమలూరు తేది 14.12.2020

ఎండార్స్మెంట్

| | | | |
|---|---|---|---|
| 1 | 157/1 | I.D. పట్టా | 5.48 |
| 2 | 158/1 | I.D. పట్టా | 5.15 |
| 3 | 159/1A | I.D. పట్టా | 3.78 |
| 4 | 160/3 | I.D. పట్టా | 1.69 |

TAHSILDAR
PENAMALURU MANDAL
KRISHNA Dt.

For QWIK SUPPLY CHAIN PRIVATE LIMITED
Authorised Signatory

కూల్చివేస్తారని ప్రశ్నించే దిలీప్ తన భర్త పై దాడికి ప్రయత్నించారని వాపోయారు.

తన స్థలాన్ని కబ్జా చేయకుండా తమకు న్యాయం జరిగేవిధంగా చూడాలని రాజరాజేశ్వరి పోలీసులను ఆశ్రయించారు.

# పుస్తకపఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి: మాచర్ల మెర్సీ



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 15

పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోచ్చునని మాచర్ల గ్రంథాలయ శాఖా ఇంచార్జ్ అధికారి మాచర్ల మెర్సీ అన్నారు. 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ పుస్తక ప్రదర్శనలో కాంపిటేటివ్ బుక్స్,ప్రముఖుల జీవిత చరిత్రలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, రామాయాణాలు, మహాభారతం, భాగవతం, మోరల్ స్టోరీస్ మొదలైన పుస్తకాలు ప్రదర్శనలో ఉంచి విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మెర్సీ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.గర్ల్స్ హైస్కూల్ పిఈటి నాగవేణి, శ్రీనివాసరావు, స్వరూప పాల్గొని ప్రసంగిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి నిత్యం గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని కోరారు. మొబైల్ ఫోన్ లకు, టి. వి.లకు దూరంగా ఉండాలని తెలిపారు.

# మైనార్టీ సంక్షేమానికి కృషి చేస్తా..!!

## రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యదర్శి సుంకేసుల రఫీ..

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 15 జన సముద్రం న్యూస్




అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం నవంబర్ 14వ తేదీన మండల పరిధిలోని చెన్న రాజు పోడు గ్రామానికి చెందిన "సుంకేసుల రఫీ కి" వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శిగా కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం చెన్నరాజుపోడు గ్రామానికి చెందిన సుంకేసుల రఫీని నియమిస్తున్నట్లు తాడేపల్లి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. తనకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని మైనార్టీ సంక్షేమానికి కృషి చేస్తానని సుంకేసుల రఫీ తెలిపారు. తనను రాష్ట్ర మైనార్టీ కార్యదర్శిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కోడూరు మాజీ శాసనసభ్యులు శ్రీ కొరముట్ల శ్రీనివాసులు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు వి ఖాదర్బాషా కి కృతజ్ఞతలు తెలిపారు.

# శివలింగాపురం అడ్డరోడ్డు వద్ద జరిగిన నూతన మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 15:

నూతన మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం శివారు శివలింగాపురం అడ్డరోడ్డు వద్ద శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హోమగుండం ఏర్పాటు చేసి పురోహితుల వేదమంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట గావించారు.

ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పూజారి మండ్లి నాగయ్య స్వామి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మైసమ్మ తల్లి తీర్థప్రసాదాలు స్వీకరించి అ మైసమ్మ తల్లి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో అన్నప్రసాద భోజనాలు పంపిణీ

జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 15:



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది.

ఈ శనివారం దాతలుగా కర్నాటి రవీంద్రబాబు ధర్మపత్ని అనూష, ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, ఒకదాత సహాయంతో, గోగు వెంకటేశ్వర్లు ధర్మపత్ని పార్వతి, కొలిశెట్టి శ్రీనివాసరావు ధర్మపత్ని రోజారమణి, దివ్య అక్షిత, భాను అఖిలేష్ దాతల సహాయంతో నిర్వహించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, సభ్యులు వెచ్చవాసు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మద్దు హైమావతి, గుండా మహేశ్వరి, చింతల శారద, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, యక్కల రమాదేవి, సముద్రాల పద్మ, ఊటుకూరివెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పీఎం ఏవై- జన్ మన్ పథకం క్రింద పూర్తి అయిన ఇంటికి గృహప్రవేశం చేసిన మండల అధికారులు, టీడీపీ నాయకులు



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 15

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని సేవా నాయక్ తండా గ్రామంలో గల (వజ్రాలపాడు) గ్రామంలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పిఎం ఏవై-జన్ మన్ పథకం క్రింద పూర్తి అయిన ఇంటికి శనివారం గృహప్రవేశం చేయటం జరిగింది.

ఈ గృహప్రవేశ కార్యక్రమంలో మండల నాయకులు, హౌసింగ్ డిఈఈ మరియు ఏఈ తదితరులు పాల్గొనటం జరిగినది.

# దుర్గి లోని ఉర్దూ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ మహ్మద్ ఖాసిం

జనసముద్రంన్యూస్, దుర్గి, నవంబర్ 15



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లోని ఎంపిపిఎస్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎండి ఖాసిం శనివారం తనిఖీ చేశారు. రికార్డులను , విద్యార్థుల సామర్థ్యాలను పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఖాసిం మాట్లాడుతూ ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ ఆసక్తితో ఉర్దూ భాష నేర్చుకోవాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయా లని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులు శ్యామ్ కుమార్ కు ఎంఈవో సూచించారు.



# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## మాచర్ల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమం

జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,నవంబర్ 15.

మాచర్ల పట్టణంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అర్బన్ సీఐ టి. వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం పోలీసులు భారీ స్థాయిలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం, చుట్టుపక్కల రహదారులు, పార్కింగ్ ప్రదేశాలను సిబ్బంది స్వచ్ఛందంగా శుభ్రం చేశారు.

**ఈ సందర్భంగా మాట్లాడిన అర్బన్ సీఐ టి. వెంకటరమణ**

"స్వచ్ఛత అంటే ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. మాచర్ల పట్టణం శుభ్రంగా, పర్యావరణహితంగా ఉండేందుకు మా పోలీస్ శాఖ ముందుండి ఆదర్శంగా నిలుస్తోంది. శుభ్రతతో ఆరోగ్యం, ఆరోగ్యంతో అభివృద్ధి వస్తుంది. ప్రజలంతా కూడా తమ ఇళ్ల పరిసరాలు, కాలనీలు శుభ్రంగా ఉంచేందుకు ముందుకు రావాలి," అని ఆయన తెలిపారు.

సిబ్బందితో కలిసి స్వయంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న సీఐ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, చెత్తను నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఐ లు వెంకట రావు, అనంతకృష్ణ, పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధర్మాన్ని ఆచరించి.దానధర్మాలు చేస్తే వారి సంపద ను దేవుడు దినదిన అభివృద్ధి చేస్తాడు

- జనవరి 23, 24 ,25 తేదీలలో కడపలో భారీ ఇస్తిమా సభలు
- నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 15:

ఒంటిమిట్ట లోని మలకాటుపల్లి క్రాస్ లో వెలసిన నూరుల్లా ట్రస్ట్ నందు శనివారం నాడు. నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్ యధావిధిగా పింఛన్ కార్యక్రమం నిర్వహించారు .

జనవరి 23 నుంచి 25 వరకు కడప లో ఇస్తిమా సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

ఇరుగు పొరుగుకు చేతనైన సహాయం చేయాలి

మానవత్వాన్ని కలిగి ధర్మాన్ని ఆచరించాలి

దానధర్మాలు చేస్తే సంపద మరింత వృద్ధి అవుతుంది

జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ఛైర్మెన్ డా.క్వారీ అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల దీని ఇజ్తిమా సమావేశాలు 2026 జనవరి 23,24,25 వ తేదీలలో కడప నగరం సమీపంలోని కొప్పర్తి లో నిర్వహిస్తున్నట్లు జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ తెలిపారు.శనివారం నూరాబాద్ లోని మదరసా జామియా నూరుల్ ఇస్లాం ఆవరణలో పేదలకు ఆర్థిక సహాయం, ఆయుర్వేద మందులు, పండ్లు,గోధుమ పిండి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కడప లో నిర్వహిస్తున్న దీని ఇస్తిమాకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన అన్ని జిల్లాల నుంచి సుమారు 5 లక్షల మంది తరలి వస్తారని అంచనా ఉందన్నారు. ఇప్పటికే స్థలం చదును చేయడంతో పాటు అవసరమైనఏర్పాట్లుచురుగ్గాకొనసాగుతున్నాయన్నారు. దైవ మార్గంలో నడిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఇజ్తిమా కు డిల్లీ , హైదరాబాద్ నుంచి మత పెద్దలు వస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఇస్తిమాకు రావచ్చని, దైవ సందేశాన్ని వినవచ్చని తెలిపారు.

మానవులు మానవత్వంతో జీవించాలని, సృష్టికర్తను ప్రార్థించాలని తెలిపారు.

తమ ఇరుగుపొరుగు వారి పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని సూచించారు. దానధర్మాలు ఎక్కువగా చేస్తే సంపద ఏమాత్రం తరిగిపోదని.. దేవుడు అలాంటి వారికి మరింత సంపదను ఇస్తాడన్నారు. అల్లా కృపతో జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ద్వారా పేదలకు తమ వంతు సహాయ,సహకారాలు అందిస్తున్నామని వివరించారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో జీవించాలని,ధర్మ మార్గంలో నడవాలని హితవు పలికారు.

సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తే, పేదల ఆకలి తీర్చడంతో పాటు అభాగ్యులను ఆదుకున్నవారము అవుతామని ఆయన వివరించారు. కడపకు చెందిన ముస్లిం ప్రముఖులు అక్బర్ మాట్లాడుతూ ఇస్తిమాలో ముస్లిం మత పెద్దలు బోధించే జీవిత సత్యాలను తెలుసుకోవాలంటే తప్పనిసరిగా రావాలని కోరారు. ప్రతి ఒక్కరిలోనూ భక్తి భావం పెంపొందాలని అప్పుడే మానవజాతి అంతా సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. మన కడపలో భారీ స్థాయిలో ఇస్తిమా నిర్వహించడం మనందరికీ ఎంతో గర్వకారణమని తెలిపారు.

ఈ కార్యక్రమంలోప్రజలు,దివ్యాంగులు,ఇమామ్‌లు, మౌజన్లు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి వారి మూల విరాట్ పంచలోహ విగ్రహం పోత



జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:15

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చెరువువీధిలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి మూల విరాట్ విగ్రహం పంచాలోహాలుతో తయారు నిమిత్తం అలయకమిటి వారి పిలుపు మేరకు గ్రామంలోను భక్తులు సహాయసహకారాలుతో బంగారం,వెండి,రాగి,సీసం,తగారం(పంచాలోహాలు) విశేషంగా సేకరంచి శ్రీ అయ్యప్పస్వామి వారి విగ్రహం భక్తుల సమక్షంలో పోత పోయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి) మాట్లాడుతూ ఈ రోజు ఉదయం 9 గంటలకు కొవ్వూరి వెంకటరెడ్డి శ్రీమతి వెంకయమ్మ దంపతులు వారి కుమారుడు సతీష్‌రెడ్డిశ్రీమతి శ్రీదేవి దంపతులు చేతులుమీదుగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు జరిపి అనంతరం వారి చేత స్వామివారి పంచాలోహాలు విగ్రహపోత కార్యక్రమంనికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది అని. తరవాత గ్రామంలోని భక్తులు అందరూవచ్చిస్వామివారి విగ్రహపోత కార్యక్రమంలో పాల్గొన్నారు అని మేము అనుకున్నదానికన్న ఎక్కువ సంఖ్యలో బంగారం సమర్పించారు అని అలాగే స్వామివారి విగ్రహపోత భక్తుల సమక్షంలో వారి చేతులమీదుగా వారి కనుల ఎదురుగా జరగడం చాలాఆనందంగాఉందని భక్తులు తెలియజేయడంతో కమిటీ వారు చాలా ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అందరికి విగ్రహపోత అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది అని అలాగే ఈకార్యక్రమంనికి విచ్చేసినభక్తులకు,వైస్సార్సీపీమరియుఎన్డీయేనాయకులుకుకార్యకర్తలుకుధన్యవాదాలుతెలియజేసారు.

# గుంటూరు డివిజన్ రైల్వే మేనేజర్ దొనకొండ రైల్వే స్టేషన్ ను తనిఖీలు

దొనకొండ నవంబర్ 15 జన సముద్రం :



మండలంలోని స్థానిక రైల్వే స్టేషన్ సాధారణ తనిఖీల్లో భాగంగా ఈరోజు గుంటూరు డివిజన్ రైల్వే మేనేజర్ సుదేష్న సేన్, ప్రత్యేక ట్రైన్ లో గుంటూరు డివిజన్లోని పలు రైల్వే స్టేషన్లు తనిఖీలు నిర్వహిస్తూ దొనకొండకు వచ్చారు అనంతరం ప్లాట్ఫారం మరియు స్టేషన్ అవుట్ సైడ్ మరియు లావెట్రీస్, త్రాగునీరు, బ్రిడ్జి మరమ్మత్తులు జరుగుతున్న వర్కులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ప్రయాణికుల నిమిత్తం సౌచాలయం లావెట్రీస్ మరమత్తులు చేయించి తక్షణమే ఓపెన్ చేయాలని రైల్వే స్టేషన్ మరమ్మత్తులు కూడా అతి త్వరగా వేగంగా చేయించు లాగున పర్యవేక్షించాలని అలాగే త్రాగునీరు సమస్య లేకుండా చేయాలని ప్రయాణికుల సౌకర్యార్థం పలు సూచనలు తెలియజేస్తూ రెండో నెంబర్ ప్లాట్ఫారం మొదటి ప్లాట్ఫారం స్వయంగా తానే పరిశీలి అధికారులతో మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలోఎడిఆర్ఎం.జిఎన్ టి . ఎడిఆర్ఎం. గతి శక్తి . జి ఎన్ టి . డీసీఎం . జి ఎన్ టి . డి ఈ ఈ . కార్డినేషన్ జి ఎన్ టి . డి ఈ ఈ . మెయింటెనెన్స్ . జి ఎన్ టి . డి ఈ ఎన్ . డబ్ల్యూ . జి ఎన్ టి తో పాటు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి 15000/-

## ఆర్థిక సహాయం అందించిన కదిరి M L A కందికుంట వెంకట ప్రసాద్

సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం
జనసముద్రం న్యూస్ నవంబర్ 15

తలుపుల మండలం గంజివారిపల్లి మర్రిమాను వద్ద రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి ఈ ఘటనలో ఈదులకుంట్లపల్లి గ్రామానికి చెందిన వెంకటనారాయణ (55) అక్కడిక్కడే మృతి చెందాడు.ఈ సమాచారాన్ని వెంటనే గౌరవ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వెంటనేతక్షణ సాయంగా దహన సంస్కారానికి నిమిత్తం 15000/- ఆర్థిక సహాయం అందించారు అలాగే ఆ కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది..

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మేడా శంకర్ గారు సర్పంచ్ దేవేంద్ర నాయక్ విశ్వనాథరెడ్డి శ్రీశైలం రమణ ఆదినారాయణ ఓబుల నాయుడు, సూర్య శేఖర్ రెడ్డి, బాలు నాయక్, రామ్ ప్రసాద్ రమణయ్య మరియు ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,నవంబర్, 16.2025

## ప్రమాదవశాత్తు రోడ్డు ప్రక్కకు ఒరిగిన ఆర్టీసీ బస్సు




**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 15**

రాయచోటి ఆర్టీసీ డిపోకు చెందిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు రోడ్డు అదుపు కోల్పోయి పక్కకు ఒరిగింది. రాయచోటి నుంచి సుండుపల్లెకు వెళ్తున్న బస్సు ఆనంపల్లి సమీపంలో ఒక కారును తప్పించడానికి ప్రయత్నించగా ఈ సంఘటన జరిగింది.

బస్సులో ఉన్న 38 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఎవరికి ఎలాంటి గాయాలు తగలకుండా ప్రమాదం తప్పినందున, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఎద్దును తొక్కించిన ఆర్టీసీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 15**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు అర్బన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న అపోలో ఫార్మసీ దగ్గర ఆర్టిసి డ్రైవర్ నిర్లక్ష్యంతో ఒక మూగజీవిని తొక్కించడంతో ఒక ఎద్దుకు కుడికాలు విరిగిపోయింది విరిగిపోయిన కాలుకు అక్కడ ఉన్న స్థానికులు డాక్టర్ను పిలిపించి చికిత్స అందించారు నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేసిన ఆర్టీసీ డ్రైవర్ను సీసీ కెమెరాల ద్వారా గుర్తించి రాయచోటి అర్బన్ పోలీస్వారువారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నాం



## నూతన వధువును ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి





**జనసముద్రంన్యూస్,మాచర్ల, నవంబర్ 15**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 24వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు బూతుకూరి కోటిరెడ్డి కుమార్తె స్వప్నమాధురి ప్రధానం కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గమాజీఎమ్మెల్యే,పల్నాడుజిల్లావై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 15**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 24వ వార్డుకు చెందిన బండారు చెన్నయ్య కుమారుడు బండారు శ్రీనివాసరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే వైద్యం చేయించుకొని హాస్పటల్ నుంచి డిశ్చార్జి అయ్యి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం పదివేల రూపాయలు(10,000/-) ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఆయన వెంట పలువురు



వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కోటి సంతకాల కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 15**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున చేపట్టమైనది ఏలూరు జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వరావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంటిలెక్చువల్ ఫామ్ సెక్రటరీ గోలి చంద్రశేఖర్ రెడ్డి చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సానంపూడి కాంతారావు చింతలపూడి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మిరియాల దిలీప్ చింతలపూడి పట్టణ ఐటి విభాగం అధ్యక్షులు బందెల ప్రతాప్ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిలు కొత్తపల్లి మోహన్ నాగరాజు బండారు రమేష్ బోయగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల ప్రకాశం , గాదం



రాజేష్ , మందపాటి సందీప్ ఎంప చినబాబు బడుగు అనిల్ కొక్కిరిగడ్డ అశోక్ మొదలగూవారు పాల్గొన్నారు

## ఉలవల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కుర్నూతల గ్రామ టిడిపి నాయకులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 15**

లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతల గ్రామం రైతు భరోసా కేంద్రంలో అర్హులైన రైతులందరికీ సబ్సిడీ ఉలవలను పంపిణీ కార్యక్రమంలో కుర్నూతల గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లక్కిరెడ్డిపల్లి మండలానికి 300 క్వింటాళ్ల ఉలవలు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని ప్రతి గ్రామం రైతు భరోసా కేంద్రాల వద్ద పంపిణీ చేస్తున్నారని ఈ సబ్సిడీ ఉలవలను ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని పేర్కొన్నారు



ఈ కార్యక్రమంలో మండ్ల రామాంజనేయులు, ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు, బాబా ఫక్రుద్దీన్, జొన్న రామ్మోహన్ మరియు టిడిపి కార్యకర్తలులిరైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు లో పుస్తక ప్రదర్శన కార్యక్రమం.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయం లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ద్వారకాతిరుమల మండల రెండవ విద్యాధికారి పి వెంకట రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. .అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీ సమయంలో గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అన్నారు.

మధ్యాహ్నం రెండు గంటలకు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. వివిధ స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సంస్కృత ఉన్నత పాఠశాల జి నేలవేణి సిహెచ్ ప్రసాద్, కే సుధాకర్ , సెన్స్ జేవియర్ స్కూల్ బి ఏసురత్నం గురుకుల పాఠశాల బి ప్రసన్న లత గ్రంథాలయ అధికారి ఎన్ సి హెచ్ రామకృష్ణ విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వైస్సార్సీపీ మరియు ఎన్డీయే నాయకులును సత్కరించిన అయ్యప్పస్వామి భక్తసమాజం





**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:15**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చెరువువీధిలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంలో మూలవిరాట్ పంచలోహవిగ్రహపోత కార్యక్రమం నిమిత్తం అక్కడకి విచ్చేసిన గ్రామ ఎన్డీయే నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు,గ్రామ సొసైటీ అధ్యక్షులు, నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులను గ్రామ వైస్సార్సీపీ నాయకులు ఎంపిటిసి సభ్యులు, గ్రామ ప్రధాన కార్యదర్శి, సబ్బేళ్ళ వీరరాఘవరెడ్డి శ్రీమతి సుజాత దంపతులును ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి స్వామి వారి దర్శనం అనంతరం వారిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడి (గురుస్వామి)మాట్లాడుతూ గ్రామంలో ఇరుపార్టీల నాయకులుకూడా ఆలయనిర్మాణంలోను,ఆలయంలో చేపట్టి ప్రతి కార్యక్రమంలోను తమ పూర్తి సహాయ సహకారాలు అందించారు అని.వారు అందరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు .

## భక్తులతో పోటెత్తిన శ్రీవారి క్షేత్రం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**నవంబర్ 15 ద్వారకాతిరుమల ప్రతినిధి. :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిఆలయంలోగోవిందనామాల తో శ్రీవారి క్షేత్ర ఆలయ ప్రాంగణం శనివారం మార్మోగింది. ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. కార్తీక మాసం ఆఖరి శనివారం కావడంతో వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు





కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో పోటెత్తాయి. స్వామివారి నిత్య కళ్యాణం లో 131 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది.. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

## మదనపల్లి కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు అరెస్ట్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 15:-**

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర మీడియాకు శనివారం సాయంత్రం తెలిపిన వివరాల మేరకు... అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి పట్టణం ఎస్బిఐ కాలనీ కేంద్రంగా గ్లోబల్ ఆసుపత్రి యజమాని, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు, ఆధ్వర్యంలో 15 మందితో కూడిన బృందం కిడ్నే రాకెట్ లో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించి, వారిలో ఆరుగురిని నిందితులను శనివారం సాయంత్రం అరెస్టు చేశామన్నారు.

రాష్ట్రంలోని విశాఖపట్నం, ఆనందపురం మండలం, బొడ్డపాల్యానికి చెందిన సాడి కృష్ణ భార్య యమున 29,ని ఈనెల తొమ్మిదిన పథకం ప్రకారం కిడ్నీ రాకెట్ లోని ముఠా సభ్యులు మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది అన్నారు. అదే రోజే పతకం ప్రకారం డాక్టర్ల బృందం సిబ్బందితో కలిసి, యమునా తో పాటు మరొకరికి కిడ్నీ లను



తొలగించి అమరచడం జరిగిందని చెప్పారు. ఒకరికి సక్సెస్ కాగా యమునా, ఆపరేషన్ వికటించి మృతి చెందడం జరిగిందని దర్యాప్తు తేలినట్లు డిఎస్పి మహేంద్ర పేర్కొన్నారు. ఈ కేసులో డాక్టర్ ఆంజనేయులు, ఎటు బెంగళూరుకు చెందిన ఓ ముద్దాయి డాక్టర్, అలాగే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో డయాలసిస్ మేనేజర్ బాలరంగడు అలియాస్ బాలు, కదిరి డయాలసిస్ మేనేజర్ మెహరాజ్, కిడ్నీ రాకెట్ లో కీలక పాత్ర పోషించిన విశాఖకు చెందిన పెళ్లి పద్మ,, కాకర్ల సత్య, యమునా ప్రియుడు సూరిబాబు లను అరెస్టు చేయగా, బెంగళూరు చెందిన కిడ్నీ రాకెట్ లో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టర్ని అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులు ఉన్నారని వారిని కూడా త్వరలోనే పక్క ఆధారాలతో అరెస్టు చేస్తామని పేర్కొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం

## మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక




**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.15)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**


మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా బీబీనగర్ మండలంలో 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 4 నుండి నవంబర్ 14 వరకు సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించడం జరిగింది.నవంబర్ 15 రోజున మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదిక నిర్వహించడం జరిగింది.

424 పనులకు గాను కూలీల వేతనాలు 37,59,11 43 రూపాయలు మరియు సామాగ్రి ఖర్చులకు గాను 1,97,4571 రూపాయలు.మొత్తం రూపాయలు 3,95,657 14 రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.కావున శనివారం రోజున 15వ విడత ప్రజా వేదికకు హాజరైన అడిషనల్ ఆర్డీవో సురేష్,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఏవివో ఉపేందర్ రెడ్డి,మండల పంచాయతీ అధికారి,ఏవీఎం ఆదిత్య, ఎస్ఆర్పి,ఏపీఓ,పంచాయతీ కార్యదర్శిలు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపీతో సహా వివిధ రాష్ట్రాలలోనూ కిడ్నీల రాకెట్ ముఠాకు లింకులు..

- తీగ లాగితే కదులుతున్న దండు పాళ్యం డొంక
- కిడ్నీలు పోగొట్టు కున్నది ఎక్కడివారు..? అమర్చుకున్నది ఎవరు..?
- డబ్బు ఎర్రచూపి అమాయకుల కిడ్నీలు దొంగలించారని పుకార్లు
- డయాలసిస్ కేంద్రాలతో ముడిపడి సాగుతున్న కిడ్నీల వ్యాపారం
- మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా రాకెట్..
- దొంగే దొంగ.. దొంగ.. అని అరిచినట్లు డిసిహెచ్ ల విచారణ









**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 15:-**

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా నడిచిన కిడ్నీల రాకెట్ ముఠా చేతిలో కిడ్నీలు పోగొట్టు కున్నది ఎవరూ..? ఎక్కడివారు..? ఆ కిడ్నీలతో లబ్ది పొందినది ఎవరూ..? ఎక్కడెక్కడి వారు..? వారిలో అమాయక మహిళలు, పురుషులు, అనాధలు ఇంకెందరు ఉన్నారో..? లబ్ధి పొందిన వారి వివరాలను దేవశిరోమణి, పద్మాంజలి, రమేష్ బాబు లు బయట పెట్టకపోవడంతో గోప్యత దేనికి సంకేత మనేది లక్షల మంది మదిని తొలసేస్తున్న ప్రశ్నకు బదులెవరిస్తారు. కిడ్నీ రాకెట్ ముఠా చేతిలో విశాఖపట్నం, ఆనందపురం మండలం, బొడ్డు పాల్యంకు చెందిన సాడి కృష్ణ భార్య యమున(29)ని అదే ప్రాంతానికి చెందిన సూరిబాబు పెల్లి పద్మ, కాకర్ల సత్య "వలపు వల" విసిరి పిక్నిక్ పేరుతో మదనపల్లెకు తీసుకొచ్చారని పోలీసులు నిర్ధారించారు. అర్ధ రాత్రి వేల ఆస్పత్రికి స్ట్రీట్ గా తీసుకెల్లి అడ్మిట్ చేయడానికి ముందుగా వేసుకున్న పథకమే కావచ్చని అనుమానం వ్యక్తం అవుతోంది. యమున కిడ్నీని దొంగలించాక చనిపోయిన ఆమె శవాన్ని ఎక్కడ దాచేశారో కూడా అంతు చిక్కడం లేదు.

**కిడ్నీ రాకెట్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన యమున డోనరే కాదు..!**

కిడ్నీ రాకెట్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన యమున డోనరే కాదని తెలసింది. ఆమెను కిడ్నీ రాకెట్లో కీలక పాత్ర పోషిస్తున్న పెల్లి పద్మ, కాకర్ల సత్య, సూరి బాబుతో "వలపు వల" వేసి ఊబిలోకి లాక్కున్నట్లు తెలిసింది. అనుకున్నట్లుగానే పథకం ప్రకారం పిక్నిక్ పేరుతో ఈ నెల 6న అరకు వెళుతున్నట్లు యమున ఇంట్లో చెప్పించి, మంచిగా చూస్తూ సపర్యాలు చేసి ఆమెకు మరింత సన్నిహితంగా ముఠా సభ్యులు దగ్గరయ్యారు. మదనపల్లి కు శనివారం తీసుకొచ్చి అర్ధరాత్రి 2 గంటల వేళ గ్లోబల్ ఆసుపత్రికి తీసుకెల్లి అక్కడ అదే రోజు రాత్రే ఆపరేషన్ చేసి యమున కిడ్నీ దొంగలించారని సమాచారం. నరం కట్ అవడంతో రక్తం అధికంగా పోయి చనిపోయిందని తెలిసింది. ఒకవైపున మాత్రమే ఆపరేషన్ చేసి ఒకే కిడ్నీ తీశారని వైద్యులు అనుమానిస్తూ నివేదిక ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఒక కిడ్నీ తీస్తే యమునా ఎందుకు చని పోయిందని యమునా తో సన్నిహితంగా నటించిన సూరి బాబు కిడ్నీ రాకెట్ లోనే కీలక సూత్ర, పాత్రధారులు పెల్లి పద్మ కాకర్ల సత్య ను నిలదీయడంతో తిరుపతిలో వీరి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కిడ్నీ రాకెట్ వ్యవహారం బట్ట బయలు అయింది.

**గ్లోబల్ ఆస్పత్రిలోని సీసీ కెమెరాల ఆధారాలే కీలకం**

గ్లోబల్ ఆస్పత్రి ముందు, లోపల వివిధ ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల డేటాతో పోలీసులు ముందడుగు వేస్తారో లేక పట్టుబడ్డ నిన్ఫితులు ఇచ్చే సమాచారం దర్యాప్తును కొనసాగిస్తారో పోలీసులకు సవాలుగా మారిన కిడ్నీల రాకెట్

కిడ్నీ ఆపరేషన్ చేయడానికి డాక్టర్లు అప్పటికప్పుడే రావడం సాధ్యమా..? పథకం ప్రకారమే కిడ్నీలు దొంగలించారా..? దీని వెనక ఆంతర్యం ఏమిటి?

ఒక కిడ్నీ ట్రాన్స్ఫంటేషన్ జరగాలి అంటే అధునాతన టెక్నాలజీ కలిగిన వైద్య పరికరాలు, అపార అనుభవం కలిగిన వైద్యుల బృందం ఉండాలి. యమున కిడ్నీ శనివారం అర్ధరాత్రి తొలగించడం. నిమిషాల వ్యవధిలోనే ఆమె చనిపోవడం, ఆ కిడ్నీతో ముఠాలోని వైద్యుల బృందం బెంగళూరు మీదుగా గోవాకు తీసుకు వెళ్లిపోవడం, డబ్బులు పంపిణీ అన్ని చకచకా అదే రోజే జరిగిపోయాయని తెలిసింది. అయితే ఇదంతా నిమిషాల వ్యవధిలో కిడ్నీ తొలగించడం, దొంగలించడం జరిగిందంటే రాకెట్ లోని ముఠా పథకం ప్రకారం ముందుగానే డాక్టర్ల బృందాన్ని రప్పించుకుని యమునా కిడ్నీలు తొలగించారని తేటతెల్లం అవుతోంది. ఆమె చనిపోయిన రెండు రోజులు యమున మృతదేహాన్ని ఎక్కడ ఉంచారు అన్నది లక్షల మంది మదిలో మెదులు తున్న ప్రశ్న.. పోలీసులకు సైతం ఆ రహస్యాన్ని బయటకి పొక్కనివ్వకుండా ఎంక్వయిరీకి వచ్చిన డిసిహెచ్ఎస్ తదితర అధికారులు, పోలీసులు గోప్యత పాటించడం వెనక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**దొంగే.. దొంగ.. దొంగా అని అరిచినట్లు వైద్యం బృందం విచారణ పై అన్నీ అనుమానలే**

దొంగే దొంగ.. దొంగా.. అని అరచినట్లు సుధీర్ఘకాలం అస్పత్రుల్లో కలసి పనిచేసిన అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్, కిడ్నీ రాకెట్లో ఏ1ముద్దాయి అయిన డా.ఆంజనేయులు కేసు విచారణ అసలు దోషులుగా చేర్చాల్సిన వారితో చేయిస్తు నీరు కారుస్తున్నట్లు చర్చ సాగుతోంది. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ డెమో దేవ శిరోమణి, చిత్తూరు డీసీహెచ్ఎస్ పద్మాంజలిదేవి, డిప్యూటీ డీఎంహెచ్ రమేష్ బాబుతో విచారణ చేయించ కుండా, ఆ కేసులో వీరిని చేర్చాలని సిపిఐ డిమాండ్ చేసింది. విచారణ అధికారులు అందరూ సర్వీసు మొత్తం సొంత జిల్లాలోనే పూర్తిచేసిన వారు నిందితుడు ఆంజనేయులుతో సన్నిహిత సంబంధాలు ఉన్నవారే కావడంతో విచారణ పారదర్శకంగా సాగదని పలువురు ఆరోపిస్తున్నారు.

**కేసు తారుమారు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు**

కిడ్నీ రాకెట్ లోని ముఠా ను పట్టుకోవడానికి పోలీసులు బృందాలుగా ఏర్పడి, ఒకవైపు దర్యాప్తు కొనసాగిస్తూ అనుమానితులను మదనపల్లి తీసుకువస్తున్నారు. అయితే ఇప్పటికే ఆధారాలు చెరిపేసిన కిడ్నీ రాకెట్ లోని బృందం బాగోతం బయటపడినప్పటికీ ఆ ఆసుపత్రి యాజమాన్యంలోని డాక్టర్ ఆంజనేయులు మినహ వైద్యుల బృందం పై ఎలాంటి కేసులు నమోదు చేయక పోవడంతో పోలీసుల దర్యాప్తు తీరుపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**కిడ్నీ రాకెట్ లో మూలాలను గుర్తించడంలో విఫలం**

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా సాగిన కిడ్నీ రాకెట్ లో ని మూలాలను గుర్తించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పలు ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం ఆరోపించారు. నిజా నిజాలను నిగ్గు తేల్చడానికి చిన్నపాటి వ్యక్తులను మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నట్లు వినికిడి. కిడ్నీ రాకెట్ లో అసలు సిసలైన దొంగల ముఠాను పట్టుకోలేక పోతున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కిడ్నీ రాకెట్ ముఠా వ్యవహారం విశాఖ నుండి విజయవాడ, తిరుపతి, మదనపల్లె, బెంగుళూరు, గోవా వరకు ఉందంటే ఈ రాకెట్ లో సూత్ర, పాత్రధారులు వివిధ రాష్ట్రాల్లో మానవ అవయవాల అక్రమ రవాణా చేసే హేమా హేమీలై ఉంటారనేది తేటతెల్లం. లోకల్ గా ఉన్న పోలీసులతో దర్యాప్తును కొనసాగిస్తే కేసును చేదించలేరని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**మదనపల్లెలో 21 మంది ప్రభుత్వ డాక్టర్లకు సొంతంగా ప్రైవేట్ ఆస్పత్రులు**

మదనపల్లెలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్లకు సొంతంగా 20వక్క ఆసుపత్రులు ఉండడం కళకళ రేపుతోంది. ప్రభుత్వం నుంచి లక్షలకు లక్షలు జీతాలు తీసుకుని రెండు గంటల సమయం కూడా రోగులకు వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు మొగ్గు చూపని పరిస్థితి. జీతం తీసుకునేది ప్రభుత్వం వద్ద, ఎక్కువ సమయం దర్జాగా విధులు నిర్వర్తించేది వారి సొంత ఆస్పత్రులు, ప్రైవేట్ ఆస్పత్రులు, క్లీనిక్ లలోనే... ఆపరేషన్ల సైతం ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యంతో కుమ్మక్కై లక్షలకు లక్షలు దండుకుంటూ ప్రభుత్వ వైద్యులు చేస్తున్నా, జిల్లా యంత్రాంగం కళ్ళుండి చూడలేని కబోదిలా తయారయింది. రెండేళ్లుగా మదనపల్లిలో కార్పొరేట్ తరహా ఆసుపత్రులు విచ్చలవిడిగా వెళతాయి. వాటికి కనీససౌకర్యాలువసతులులేకపోయినా ఇష్టారాజ్యంగా అనుమతులు ఇచ్చేశారు.

ఈ ఆస్పత్రుల కేంద్రంగానే పేదలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆస్పత్రికి ఓపిక వెళ్లిన 10,000 లకు పైనే ముట్టజెప్పి రావాల్సిన దుస్థితి మదనపల్లిలో నెలకొంది. పర్యవేక్షించి, అక్రమాలను అరికట్టాల్సిన జిల్లా స్థాయి అధికారులు ఏడాదికి ఒకసారి తూతూ మంత్రంగా ఇలా వచ్చి గుట్టు చప్పుడు కాకుండా అలా వెళ్ళిపోయి. మామూళ్ల మత్తులో అన్ని బెష్ గా ఉన్నాయని పరోక్షంగా ప్రైవేట్ వైద్యుల మాఫియాకు ఊతమిస్తున్నారు.

వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి జిల్లా స్థాయి అధికారులు నీతిమంతులుగా వ్యవహరించి అవినీతిపై బ్రహ్మాస్త్రం ఉపయోగించకపోతే వారి జాబితాలో జిల్లా స్థాయి అధికారులు కూడా నిలిచిపోతారని పలువురు ఆరోపిస్తున్నారు.

# చేతివృత్తి కళాకారుల అధ్యక్షునిగా సమంత్ రెడ్డి

## -వైఎస్ ఆర్ సీపీ నియోజకవర్గ అనుబంధ విభాగాల్లో సమంత రెడ్డికి చోటు



**కుందుర్పి ,జనసముద్రం నవంబర్ 15**

కళ్యాణదుర్గం వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ చేతివృత్తి కళాకారుల అధ్యక్షునిగా కంబదూరు మండలం రాళ్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సమంత్ రెడ్డిని పార్టీ అధిష్టానం శుక్రవారం నియమించింది. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం పత్రిక ప్రకటన రూపంలో తెలిపింది.గతంలో వైఎస్ఆర్ సీపీ రైతు విభాగంలో ఉపాధ్యక్షునిగా పని చేశారు.తనపై నమ్మకం ఉంచి వైఎస్ ఆర్ సీపీ నియోజకవర్గ అనుబంధ విభాగాల్లో అవకాశం కల్పించినందుకు. మాజీ ముఖ్యమంత్రి , వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్త తలారి రంగయ్య కు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుమంత్ రెడ్డి మాట్లాడుతూ చేతివృత్తుల కళాకారుల అభ్యున్నతి కోసం పనిచేస్తానని తెలియజేశారు.

# నయ నందాకరంగా నాగులు విగ్రహాలు పునః ప్రతిష్ట.





**కుందుర్పి, నవంబర్ 15,జనసముద్రం న్యూస్:**

మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక మండ్లీ చెరువ సమిపంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వెలసిన పుట్ట వద్ద శుక్రవారం నాగులు విగ్రహాలు పున: ప్రతిష్ట కార్యక్రమం విశేష భక్త జనులు నడుమ నయ నందాకరంగా నిర్వహించారు.

ఈ ఆలయం వద్ద నాగులు విగ్రహాలు పుట్ట శిధిలావస్థలో చేరుకొన్న విషయం విదితమే. తొలత వేద పండితులు ధర్మకర్త, సత్యనారాయణ శాస్త్రి, ఆలూరి, నరేష్, మంత్రోచ్చారణ నడుమ గణపతి పూజ ,స్వస్తి వాచనం, జలాధివాసం, దాన్యాదివాసం , గంగపూజ, నవగ్రహ పూజ కార్యక్రమాలు చేపట్టారు. తద్వారా స్వామి వారికి జీర్ణోద్ధరణ పనులు తదితర కార్యక్రమాలు ప్రారంచారు. స్వామి వారికి విశేష పూజలు చేపట్టారు. మల్లికార్జున స్వామి వారును చల్లగా దీవించాలని అనుగ్రహం పొందారు.

అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను స్వీకరించాక, అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భక్తాదులు,రైతులు, ఆలయ ధర్మకర్త ,సత్యనారాయణ శాస్త్రి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, చెరువు కట్ట కింద రైతులు,గ్రామ ప్రజలు. విరివిగా పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram